జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 1 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 232 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## జనాభా లెక్కలతోనే కులగణన

- కులగణనపై కేంద్రం కీలక నిర్ణయం
- కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించింది
- ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదు
- తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పం
- ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది

# అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం



- ప్రజలు గర్వంగా చెప్పుకొనేలా అమరావతి నిర్మిస్తాం: సీఎం చంద్రబాబు
- ఎల్లుండి జరిగే అమరావతి పనుల పునఃప్రారంభానికి పెద్ద సంఖ్యలో తరలిరావాని పిలుపు
- "రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల ప్రజలు, యువత ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని నిర్మాణం ఉంటుంది
- వచ్చే మూడేళ్లలో అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం"
- రూ.49,040 కోట్ల పనులకు మోదీ శంకుస్థాపనలు చేస్తారు
- వీటితో పాటు వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రంలో డీఆర్‌డీవో, డీపీఐపీ, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**అమరావతి**

రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకొనేలా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎల్లుండి జరిగే అమరావతి పనుల పునఃప్రారంభానికి పెద్ద సంఖ్యలో తరలిరావాని పిలుపునిచ్చారు. ఈ మేరకు తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్‌స్థాయి నేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల ప్రజలు, యువత ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని నిర్మాణం ఉంటుంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. వచ్చే మూడేళ్లలో అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం" అన్నారు. "మే 2న అమరావతి పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. రూ.49,040 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. వీటితో పాటు వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రంలో డీఆర్‌డీవో, డీపీఐపీ, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు మరో రూ.57,962 కోట్ల మేర శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయి. గత పాలకులు మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నిర్వీర్యం - మిగతా3లో



## చిగురిస్తున్న ఇండో-కెనడా స్నేహం

- కెనడాలో భారత హై కమిషనర్ దినేష్ కుమార్ పట్నాయక్!
- పట్టాలెక్కనున్న దౌత్య సంబంధాలు
- కెనడాలో మార్క్ కార్నీ మైనారిటీ ప్రభుత్వం!

# అప్పన్న సన్నిధిలో ఏడుగురు భక్తులు మృతి

- మృతుల్లో భార్య, భర్తలైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు
- భారీ వర్షం కారణంగా ఘటన
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా
- క్షతగ్రాతులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సీఎం ఆదేశం



**విశాఖపట్నం**

సింహాచలం అప్పన్న సన్నిధిలో బుధవారం తెల్లవారుజామున జరిగిన దుర్ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. వీరిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లైన భార్య, భర్తలు ఉన్నారు. బుధవారం అప్పన్న స్వామికి నిర్వహించనున్న చందనోత్సవం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయితే భారీ ఎత్తున ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం రావడంతో పైకప్పు కూలి ఏడుగురు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు మంత్రులను, అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఘటనపై ముగ్గురు సభ్యులతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, క్షతగాత్రులకు రూ.3 లక్షలు - మిగతా3లో



## చందనోత్సవ సమయాన ఈ ఘటన దురదృష్టకరం

- "మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా
- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

**అమరావతి**


సింహాచలం లో గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు మృతిచెందినట్లు తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చందనోత్సవ సమయాన ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో జనసేన పార్టీ పోస్ట్ చేసింది. "మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నాను. భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించాను" అని పవన్ పేర్కొన్నారు.



## ఆపరేషన్ కగార్ సక్సెస్

- కర్రెగుట్టలపై జాతీయ జెండా
- త్వరలో అక్కడ బేస్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం
- 10 వేలకు పైగా సాయుధ బలగాల సిబ్బందితో కర్రెలగుట్టను చుట్టుముట్టారు
- డ్రోన్లు, హెలికాప్టర్లతో కూంబింగ్

## జాతీయ భద్రతా సలహా బోర్డు చైర్మన్‌గా అలోక్ జోషి



- జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్వ్యవస్థీకరించిన కేంద్రం
- బోర్డుకు నూతన చైర్మన్‌గా 'రా' మాజీ అధిపతి అలోక్ జోషి నియామకం
- మరో ఆరుగురు సభ్యులతో బోర్డు విస్తరణ
- మాజీ సైనిక, పోలీసు అధికారులకు బోర్డులో చోటు

# బాబు ఏడాది పాలనలోనే ఇంతటి దారుణాలు

- సింహాచలం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సీఎం
- చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో ఈ ప్రభుత్వానికి తెలీదా?
- లక్షల మంది భక్తులు వస్తారని తెలిసి కూడా నిర్లక్ష్యం వహించారు
- కనీస సౌకర్యాలు కూడా లేవని భక్తులు చెబుతున్నారు.
- ముందస్తు ఏర్పాట్లపై ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదు
- మంత్రుల కమిటీ ఏం చేసిందసలు?
- కాంక్రీట్ గోడతో కట్టాల్సిన చోట.. ఫ్లైయాష్ ఇటుకలతో నిర్మించారు.
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి



**విశాఖపట్నం**

చంద్రబాబు ఏడాది పాలనలోనే దారుణమైన పరిస్థితులు.. అదీ ఆలయాల్లో చూడాల్సి వస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సింహాచలం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సింహాచలంలో గోడ కూలిపోయి ఏడుగురు చనిపోయారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోయారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. వైకుంఠ ఏకాదశి నాడు కూడా ఇలాగే చేశారు. నాడు తిరుపతిలో జరిగిన తోపులాటలో ఆరుగురు చనిపోయారు. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో ఈ ప్రభుత్వానికి తెలీదా?. లక్షల మంది భక్తులు వస్తారని తెలిసి కూడా నిర్లక్ష్యం వహించారు. కనీస సౌకర్యాలు కూడా లేవని భక్తులు చెబుతున్నారు. - మిగతా3లో

# చిగురిస్తున్న ఇండో-కెనడా స్నేహం



భారత్–కెనడా మధ్య సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ స్నేహం కొత్త చివుళ్లు వేస్తోందా? ఏడాదిన్నర కాలానికి పైగా గాడి తప్పిన భారత్, కెనడా దౌత్య సంబంధాలు పట్టాలెక్కబోతున్నాయా... అంటే అవుననే చెప్పాలి. కెనడా సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన లిబరల్ పార్టీ నేత, ఆ దేశ ప్రస్తుత తాత్కాలిక ప్రధాని, కాబోయే పూర్తికాలపు ప్రధాని మార్క్ కార్నీకి భారత్ ప్రధాని మోదీ పంపిన అభినందన సందేశానికి సంకేతం అదే. మార్క్ కార్నీకి ముందు కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో ఉన్నప్పుడు గత అక్టోబరులో రెండు దేశాలూ పరస్పరం హై కమిషనర్లను బహిష్కరించాయి. ఈ ఏడాది జూన్ మాసానికల్లా హై కమిషనర్ల వ్యవస్థను పునరుద్ధరించాలని ఉభయ దేశాలు తలపోస్తున్నాయి. ప్రస్తుతం 'స్పెయిన్'లో భారత రాయబారిగా వ్యవహరిస్తున్న దినేష్ కుమార్ పట్నాయక్ ను కెనడాలో తదుపరి హై కమిషనరుగా భారత్ నియమించే అవకాశముందని, ఇందుకు సంబంధించిన ప్రక్రియ త్వరలో ఆరంభమవనుందని తెలుస్తోంది. కెనడా ఎన్నికల ఓట్ల లెక్కింపు దాదాపు పూర్తయింది. 343 స్థానాలున్న పార్లమెంటు దిగువ సభలో లిబరల్ పార్టీ 168 సీట్లు, కన్జర్వేటివ్ పార్టీ 144 సీట్లు గెలుచుకున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు పూర్తి మెజారిటీ రావాలంటే లిబరల్ పార్టీ 172 సీట్లు గెలవాలి. కానీ ఆ మేజిక్ నంబరుకు కొద్ది దూరంలో అది ఆగిపోయింది. చిన్న పార్టీల సహకారంతో లిబరల్ పార్టీ మైనారిటీ సర్కారు ఏర్పాటు చేసే అవకాశముంది. ఖలిస్థాన్ వేర్పాటువాద నేత హరదీప్ సింగ్ నిజ్జర్ 2023లో కెనడాలో హత్యకు గురయ్యాడు. భారత ప్రభుత్వ ఏజెంట్లే అతడిని హతమార్చారని కెనడా ఆరోపించడంతో ఆ దేశంతో భారత్ సంబంధాలు దెబ్బతిన్నాయి. తదనంతర పరిణామాల్లో కెనడాలో భారత హై కమిషనర్ సంజయ్ కుమార్ వర్మను కెనడా వెళ్లగొట్టడం, ప్రతిగా కెనడా దౌత్యవేత్తలను ఇండియా బహిష్కరించడం చకచకా జరిగిపోయాయి. దరిమిలా చాలినంత మంది దౌత్యవేత్తలు లేక కెనడా కాన్సులేట్లు మూతపడ్డాయి. నాటి కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో పదవి నుంచి దిగిపోయారు. మరోవైపు కెనడా ఎన్నికల్లో ఖలిస్థాన్ సానుకూల నేత, న్యూ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షుడు జగ్మీత్ సింగ్ కూడా ఓటమి పాలయ్యాడు. ఈ రెండు పరిణామాలు ఇండో–కెనడా బంధం మళ్లీ మొగ్గ తొడిగేందుకు పరిస్థితులను అనుకూలంగా మార్చాయి. ట్రూడోలా కాకుండా మార్క్ కార్నీ మరింత పరిణతితో వ్యవహరిస్తారని భారత్ అభిప్రాయపడుతోంది.

## జనాభా లెక్కలతోనే కులగణన

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కల్లోనే దీనిని చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీపీఏ)ను సూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. నేడు జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్–పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. నేడు భద్రతపై కేబినెట్ కమిటీ , అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

## బంగ్లాదేశ్‌లో అరెస్టైన హిందూ సన్యాసి చిన్మయ్ దాస్‌కు.. ఆరు నెలల తర్వాత బెయిల్




**ఢాకా:** బంగ్లాదేశ్‌లో దేశద్రోహం కేసులో అరెస్టైన హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ లభించింది. ఆరు నెలలుగా జైలులో ఉన్న ఇస్కాన్ మాజీ పూజారికి బంగ్లాదేశ్ హైకోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. చిన్మయ్ దాస్ అనారోగ్యంతో ఉన్నారని, ఎలాంటి విచారణ లేకుండా జైలులో మగ్గుతున్నారని ఆయన తరుఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. గత ఏడాది నవంబర్‌లో బంగ్లాదేశ్‌లో అల్లర్ల నేపథ్యంలో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైంది. ఈ సందర్భంగా అల్లరిమూకలు ఆ దేశంలోని హిందువులు, హిందూ ఆలయాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడ్డారు. కాగా, రంగ్‌పూర్‌లో హిందువులపై జరిగిన హింసను ఖండిస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో చిన్మయ్ కృష్ణ దాస్ మాట్లాడారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారన్న ఆరోపణలపై నవంబర్ 25న ఢాకాలో ఆయనను అరెస్ట్ చేశారు. దేశద్రోహం కేసు నమోదు చేశారు. ఇస్కాన్‌తో సంబంధం ఉన్న ఆయనతోపాటు 17 మంది హిందువుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారు. మరోవైపు నవంబర్ 26న ఛటోగ్రామ్ కోర్టు చిన్మయ్ దాస్‌కు రిమాండ్ విధించి జైలుకు పంపింది. డిసెంబర్ 11న అదే కోర్టు ఆయన బెయిల్ పిటిషన్ తిరస్కరించింది. దీంతో చిన్మయ్ కృష్ణ దాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో అరెస్టైన ఆరు నెలల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరైంది.

# పుదిచ్చేరి రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ ప్రదేశంగా తీర్చిదిద్దుతాం

**ప్రపంచ పర్యావరణ సంస్థను అభినందించిన పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి**




**పుదుచ్చేరి :** పుదుచ్చేరి ముఖ్యమంత్రి సీనియర్ రాజకీయ నాయకులు రంగస్వామి పుదుచ్చేరిలో స్వగృహంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ జీవజాతి సంరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సమస్య చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ రోజులలో ఇటువంటి సమస్యను చూడడం చాలా ఆశ్చర్యంగా ఉందని ఆయన ఆశ్చర్యను వ్యక్తపరిచారు ఈ భూమి మీద జీవజాతిని వృక్షజాతిని మానవజాతిని జంతు జాతిని జీవవైవిధ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ ఏకమవుదాం రండి అన్న ఏకైక నినాదంతో పని చేయడం నిజంగా ఎంతో గొప్ప విషయం అన్నారు ఇటువంటి సమస్యతో కలిసి మా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు భవిష్యత్తులో పుదిచ్చేరి కేంద్ర పాలిత రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ అనుకూలమైన ప్రదేశంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ రికగ్నేషన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ గౌరవ చైర్మన్ తమ్మినేని సత్యనారాయణ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతి పాఠశాల విద్యార్థి ప్రపంచ పర్యావరణ సంస్థ చెబుతున్న సూత్రాలను తప్పకుండా పాటించడానికి మీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని అందుకోసం ప్రతి విద్యార్థి కనీసం తన పాఠశాల విద్య కాలంలో కనీసం 10 మొక్కలు నాటాలని వాటిని పరిరక్షించాలని అన్ని వేదికల మీద పర్యావరణానికి అనుకూలమైన విద్యార్థులను తయారు చేయాలని అందుకు పుదుచ్చేరి ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని పుదుచ్చేరి భారతదేశంలోనే ప్రపంచంలోనే ఎంతో సుందరమైన ప్రదేశం ప్రతి సంవత్సరం లక్షలాది మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తారు ప్రతి పర్యాటకుడు పర్యాటకురాలు కనీసం ఒక మొక్కను నాటి అందమైన మన పుదిచ్చేరిని నిర్మించాలని అందుకోసం ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ముఖ్యంగా ప్రతి ఒక్కరు ప్రపంచ పర్యావరణ సంస్థ కలిసినడవాలని కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్ రంగస్వామి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సంస్థ దేశంలో రాష్ట్రంలో ప్రపంచంలో ఏ సమస్త చేయలేనని కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మొక్కలు నాటుతూ వేలాది కార్యక్రమాలు టాక్స్ ఫైలింగ్ ఇండియా సంస్థ చైర్మన్ చల్లూరి శ్రీనివాస్ సహకారంతో నిర్వహిస్తూ ప్లాస్టిక్ వ్యతిరేకంగా దాదాపుగా రెండు నుంచి ఐదు లక్షల క్లాస్ బ్యాగులను పంచిపెట్టి ప్రతి విద్యార్థి ప్రతి ఒక్కరు తమ విద్యార్థి దశలో తమ పుట్టినరోజు తమ వివాహ దినోత్సవ వేడుకలలో తమ పూర్వికులు చనిపోయిన వర్ధంతి దినోత్సవా ల్లో మొక్కలని బహుమతులుగా సమర్పించాలని అందుకోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలు నిస్వార్థంగా ప్రతి ఒక్కరు ముందుకు నడిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ పాండిచ్చేరి రాష్ట్ర కోఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొని ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు దేశం కోసం భవిష్యత్తు తరాల కోసం భూగోళం సంరక్షణ కోసం జరుగుతున్నాయని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ కోశాధికారి రిజ్వాన్ మరియు సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొని సందర్భంగా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు

## ఆపరేషన్ కగార్ సక్సెస్



**ములుగు :** తొమ్మిది రోజులపాటు కొనసాగిన ఆపరేషన్ కగార్‌లో భద్రతా బలగాలు మావోయిస్టులపై పైచేయి సాధించాయి. కర్రెగుట్టలపై మొత్తానికి పట్టు సాధించాయి. బుధవారం సాయుధ బలగాలు గుట్టలపై జాతీయ జెండాను ఎగరేశాయి. అంతేకాదు.. త్వరలో అక్కడ బేస్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. కర్రెగుట్ట అటు ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ పరిధిలో.. ఇటు ములుగు వాజేడు మండలం పరిధిలో విస్తరించి ఉన్నాయి. ఆపరేషన్ కగార్‌లో భాగంగా 10 వేలకు పైగా సాయుధ బలగాల సిబ్బందితో కర్రెలగుట్టను చుట్టుముట్టారు. డ్రోన్‌లు, హెలికాప్టర్‌లతో కూంబింగ్ కొనసాగించారు. ఈ క్రమంలో జరిగిన ఎదురు కాల్పుల్లో పలువురు మావోయిస్టులు మరణించిన సంగతీ తెలిసిందే. డీఆర్‌జీ బస్తర్ ఫైటర్, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్ సైనికులు ఈ కూంబింగ్‌లో పాల్గొన్నారు. ఈ క్రమంలో రాయ్‌పూర్ నుంచి ఆపరేషన్‌ను పర్యవేక్షించిన ఐబీ చీఫ్ ఇవాళ నేరుగా కర్రెలగుట్టకు చేరుకున్నట్లు సమాచారం. ఇప్పటిదాకా ఆపరేషన్‌లో పాల్గొన్న టీం మొత్తాన్ని వెనక్కి రప్పించి.. అక్కడికి కొత్త టీంను మోహరింపజేయనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే త్వరలో సీఆర్‌పీఎఫ్ అక్కడ బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేయనుంది. ఇటు తెలంగాణ, అటు ఛత్తీస్‌గఢ్‌లకు ఉపయోగపడేలా ఈ బేస్ ఉండనున్నట్లు సమాచారం.

## జాతీయ భద్రతా సలహా బోర్డు చైర్మన్‌గా అలోక్ జోషి



**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్వ్యవస్థీకరించింది. అలాగే 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషిని ఆ బోర్డు చైర్మన్‌గా నియమించింది. ఈ ఘటన వేళ ఈ నియామకం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయనతో పాటు ఆరుగురు సభ్యులు ఉన్నారు. భారత సైన్యంలో పనిచేసిన మాజీ అధికారులు ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, అడ్మిరల్ మోంటీ ఖన్నా, మాజీ ఐపీఎస్‌లు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ ఐఎఫ్ఎస్ బి.వెంకటేశ్ వర్మ సభ్యులుగా ఉన్నారు. భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ భేటీలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు రాజకీయ, ఆర్థిక వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ సమావేశాలు కూడా జరిగాయి. ఇదిలా ఉంటే.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనపై నిర్ణయం భద్రతా బలగాలదే అని నిన్న జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రధాని మోదీ స్వేచ్ఛ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని మట్టి కరిపించాలన్నది జాతీయ సంకల్పమని, దీనిని నెరవేర్చేందుకు దృఢ నిశ్చయంతో ఉన్నామని అన్నారు. అలాగే ఈ రోజు వరుస భేటీలకు అధ్యక్షత వహించడం చూస్తుంటే.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు భారత్ సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# మరిన్ని ఉగ్రదాడులు.. అప్రమత్తమైన ఇంటెలిజెన్స్



**శ్రీనగర్ :** జమ్మూ కాశ్మీర్లో మరిన్ని ఉగ్రదాడులకు అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు కేంద్రాన్ని హెచ్చరించాయి. దాంతో అప్రమత్తమైన ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్లోని సగానికి పైగా పర్యాటక స్థలాలను మూసివేసింది. మరికొన్ని పర్యాటక స్థలాల వద్ద భద్రత పెంచింది. కాశ్మీర్ వ్యాప్తంగా 87 టూరిస్టు కేంద్రాలు ఉండగా 48 నుంచి 50 వరకు పర్యాటక స్థలాలను మూసివేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. సోన్ మార్గ్, దాల్ లేక్, గుల్మార్గ్, బైసారన్ లోయ సహా సున్నితమైన పర్యాటక కేంద్రాలలో ప్రత్యేక భద్రత దళాలు ఏర్పాటు చేశారు. పర్యాటకులు ప్రవేశించడానికి అనుమతించని టూరిస్ట్ ప్రదేశాలలో గురేజ్ లోయ, దూద్‌పత్రి ఉన్నాయి. గత వారం 'మినీ స్విట్జర్లాండ్'గా పిలుచుకునే బైసరన్‌లో ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేయగా 26 మంది ప్రాణాలు కోల్పోయారు. 2019 పుల్వామా దాడి తర్వాత కాశ్మీర్ లోయలో అతిపెద్ద దాడి ఇది. పర్యాటకులకు ముప్పు ఉందని, మరో ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని భావించి కాశ్మీర్‌లోని 87 పబ్లిక్ పార్కులు, ప్రదేశాలలో 48 చోట్ల గేట్లు మూసివేశారు. భద్రతా సమీక్ష కొనసాగుతోందని, రాబోయే రోజుల్లో జాబితాలో మరిన్ని ప్రదేశాలను మూసివేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారని తెలిపింది. మూసివేసిన పర్యాటక ప్రదేశాలు కాశ్మీర్‌లోని సుదూర ప్రాంతాలలో ఉన్నాయని, గత పదేళ్లలలో తెరుచుకున్న కొత్త టూరిస్ట్ స్పాట్స్ కూడా మూసివేసినట్లు అధికారులు తెలిపారు. పర్యాటకులు సందర్శించలేని ప్రదేశాలలో కోకెర్నాగ్, దుక్సుమ్, మార్గన్ టాప్, సింథాన్ టాప్, అచ్చబల్, బాంగస్ లోయ, తోసామైదాన్ ఉన్నాయి.ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి కేసును జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తోంది. ఉగ్రదాడికి సంబంధించి రోజుకో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోల ఆధారంగా, ఆ వీడియో తీసిన వ్యక్తుల సమాచారాన్ని సేకరిస్తున్నారు. అసలు ఆ సమమయంలో ఏం జరిగింది, ప్రత్యక్ష సాక్షులను విచారించడానికి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఉగ్రదాడి జరిగిన బైసరన్ లోయ ప్రదేశంలో ఐఎన్ఐఏ అధికారులు సీన్ రీక్రియేట్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆ సమయంలో బైసరన్ లోయను సందర్శించిన వారిని ప్రశ్నించి ఉగ్రదాడికి సంబంధించి పూర్తి వివరాలు సేకరించే పనిలో అధికారులు ఉన్నారు.

## అప్పు ఇవ్వొద్దు.. పాక్‌పై భారత్ ఆర్థిక యుద్ధం



**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడితో ప్రతీకారంతో రగిలిపోతున్న భారత్ .. పాకిస్తాన్‌ను ఆర్థికంగా మరింత ఇబ్బందే పెట్టే ప్రయత్నాల్ని ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా దాయాది దేశంపై భారత్ ఆర్థిక యుద్ధం ప్రకటించింది. పాకిస్తాన్‌కు అప్పు ఇవ్వొద్దంటూ భారత్ అంతర్జాతీయ ద్రవ్య నిధిపై ఒత్తిడి చేస్తోంది. ఆ మేరకు అభ్యంతరం తెలిపింది. గతేడాదిలో ప్రకటించిన పాకిస్తాన్‌కు ఏడు బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ విషయంలో సమీక్షించాలని కోరింది. పాక్‌కు నిధులు ఇస్తే ఉగ్రవాదులకు మళ్ళిస్తోందని ఐఏఎఫ్ మెంబర్స్‌కు భారత్ వివరిస్తోంది. మే 9న పాకిస్తాన్‌కు అప్పు ఇచ్చే అంశంపై ఐఎంఎఫ్ బోర్డు చర్చించనుంది. ఈ తరుణంలో పాక్‌కు ఎట్టి పరిస్థితుల్లో అప్పు ఇవ్వొదని భారత్ వాదిస్తోంది. ఇదే అంశంపై భద్రతామండలి నాన్ పర్మినెంట్ మెంబర్స్‌తో భారత విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ చర్చలు జరుపుతున్నారు. పాకిస్తాన్‌కు ఏడు బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీని సమీక్షించాలని కోరనున్నారు

# బాబు ఏడాది పాలనలోనే ఇంతటి దారుణాలు


-మొదటిపేజీ తరువాయి

ఆరు రోజుల కిందట గోడ కట్టడం మొదలుపెట్టారు. రెండు రోజుల కిందట పూర్తి చేశారు. పదడుగుల ఎత్తు.. డెబ్బై అడుగుల పొడవుతో గోడ కట్టారు. కనీసం ఎటువంటి టెండర్లు లేకుండా ఈ గోడ పని పూర్తి చేశారు. దాదాపుగా సంవత్సరం అయ్యింది చంద్రబాబు అధికారంలోకి వచ్చి. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో చంద్రబాబుకి తెలియదా?. జరుగుతుందని తెలిసి కూడా ముందే గోడ కట్టే కార్యక్రమం చేపట్టలేకపోయారు?. ముందస్తు ఏర్పాట్లపై ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదు. మంత్రుల కమిటీ ఏం చేసిందసలు?. కాంక్రీట్ గోడతో కట్టాల్సిన చోట.. ఫ్లైయాష్ ఇటుకలతో నిర్మించారు. కనీసం నాణ్యంగా ఆ గోడను ఎందుకు నిర్మించలేకపోయారు?. వర్షం పడిందని తెలుసు. చందనోత్సవం సందర్భంగా ప్రతీసారి వర్షం పడుతుందని తెలుసు. అయినా రెండు రోజుల కిందట కట్టిన ఆ గోడ పక్కనే క్యూ లైన్ పెట్టారు. చంద్రబాబు ఏడాది పాలనలో దారుణాలు చూడాల్సి వస్తోంది. రాజకీయాల కోసం తిరుమల లడ్డూ ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేశారు. తొక్కిసలాట ఘటనలో ఏడుగురిని బలిగొన్నారు. తిరుమల గోశాలలో గోవులు కూడా చనిపోయాయి. కాశినాయన గుడిని బుల్డోజర్లతో కూల్చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకూర్మం ఆలయంలో తాబేళ్లు మృతి చెందాయి. అంతకు ముందు గోదావరి పుష్కరాల్లో 29 మందిని బలిగొన్నారు. ఇన్ని జరుగుతున్నా చర్యలు లేవు. ఎందుకంటే అన్నింటిలోనూ చంద్రబాబే దోషి. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారు. ఈ ఘటనలోనూ నిందను మాపైకి నెట్టే యత్నం చేశారు. కానీ, వాళ్ల హయాంలో.. అదీ రెండు రోజుల కిందటే ఆ గోడ కట్టిందని తేలింది. అయినా చంద్రబాబులో ఎక్కడా పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రభుత్వం అంటే ప్రజలకు భరోసా ఇచ్చేదిగా ఉండాలి. మొక్కుబడిగా రూ.25 లక్షల పరిహారం ప్రకటించారు. జగన్ వస్తున్నాడనే ఈ ప్రకటన చేశారు. ప్రభుత్వం తప్పిదం కాబట్టి పరిహారం పెంచి ఇవ్వాలి. మా ప్రభుత్వంలో ఇలాంటి ప్రమాదాలు జరిగితే.. బాధ్యతగా అధిక పరిహారం చెల్లించాం. ఈ బాధిత కుటుంబాలకు కూడా మా ప్రభుత్వం వచ్చాక ఆ పని తప్పకుండా చేస్తాం” అని వైఎస్ జగన్ ప్రకటించారు. కానీ, బాధ్యులపైనా కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటివి పునరావృతం కావని చంద్రబాబుకి వైఎస్ జగన్ హితవు పలికారు.



# కలకలం రేపుతున్న సర్వే

విజయవాడ : ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 11 నెలలు అవుతోంది. ప్రభుత్వం పాలనతో పాటు సంక్షేమ పథకాలపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అయితే క్షేత్రస్థాయిలో కొంతమంది ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. దీనిపై ఇప్పటికే సీఎం చంద్రబాబు పలుమార్లు నేరుగా ఎమ్మెల్యేలకు హెచ్చరించారు. పనితీరు మార్చుకోవాలని సూచించారు. అయినా కొంతమంది ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావడం లేదు. తాజాగా విలువడిన ఓ సర్వే ఈ విషయాన్ని చెబుతోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈసారి కూటమి కచ్చితంగా ఘనవిజయం సాధిస్తుందని చెప్పిన సర్వే నిపుణుల్లో ప్రవీణ్ పుల్లట ఒకరు. ఆయన చెప్పిన అంచనాలు ఎన్నికల్లో దాదాపు నిజమయ్యాయి. దీంతో కూటమి ఘనవిజయం సాధించింది. అయితే ఇప్పుడు అదే ప్రవీణ్ పుల్లట కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల పనితీరుపై సంచలన ట్వీట్ చేశారుకూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చాలామంది పనితీరు ఆశాజనకంగా లేదని ఇప్పటికే పలుమార్లు ట్వీట్ల రూపంలో తన సర్వే అంశాలను వెల్లడించారు ప్రవీణ్ పుల్లట. అయితే తాజా గణాంకాల ప్రకారం ఈసారి 41 మంది కూటమి ఎమ్మెల్యేలకు మళ్లీ టిక్కెట్ రాదని.. వచ్చినా ఓడిపోతారని సోషల్ మీడియాలో సంచలన ట్వీట్ చేశారు. దీంతో ఇది రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకోనున్న తరుణంలో మరిన్ని సంచలన విషయాలు బయటపెడతానంటూ ప్రవీణ్ పుల్లట మరో ట్వీట్ చేశారు. 92 శాతం వన్ టైం ఎమ్మెల్యేలు మొదటిసారి.. చివరిసారి అంటూ మరో కామెంట్ కూడా పెట్టారు. అయితే ఇది ఎవరి గురించి అన్న విషయం మాత్రం చెప్పలేదు. అయితే ప్రవీణ్ పుల్లట త్వరలో మరిన్ని అంశాలు బయట పెడతారా? లేకుంటే హింట్స్ తో సరి పెడతారా? అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.ఏపీలో కూటమిఅంతులేని మెజారిటీతో



గెలిచింది. 164 అసెంబ్లీ సీట్లతో ఏకపక్ష విజయం సాధించింది. అయితే ప్రభుత్వం ప్రజల అంచనాలకు చేరుకోలేకపోతోందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంకా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోకపోవడం, అటు పాలన సైతం సజావుగా సాగకపోవడం వంటి కారణాలతో ప్రభుత్వం పై అసంతృప్తి ఉంది. కానీ ఏడాది పాలన కూడా పూర్తి కాకపోవడంతో అది వ్యతిరేకత కు టర్న్ కాలేదు. అయితే ఎన్నికలకు ముందు కూటమికి అనుకూలంగా ఉండే ప్రవీణ్ పుల్లట సర్వే.. ఇప్పుడు వ్యతిరేకంగా మారడం మాత్రం మూడు పార్టీల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యేల పనితీరు బాగా లేదన్న విమర్శలు వస్తున్న తరుణంలో సీఎం చంద్రబాబు కఠిన చర్యలకు ఉపక్రమించాలన్న డిమాండ్ వినిపిస్తోంది2024 ఎన్నికల్లో చాలామంది కొత్తవారికి అవకాశం ఇచ్చారు. దాదాపు 80 నుంచి 100 మంది కొత్తగా ఎన్నికైన వారే. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎన్డీఏ శాసనసభ పక్ష సమావేశం నిర్వహించారు చంద్రబాబు. ప్రజలు బాధ్యతతో ఈ విజయాన్ని కట్టబెట్టారని.. దీనిని నిలుపుకోవాల్సిన అవసరం ఉందని కూడా చెప్పుకొచ్చారు. ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఎమ్మెల్యే పై ఉందని తేల్చి చెప్పారు. అటు తర్వాత కూడా వర్క్ షాపులు నిర్వహించి మరి చాలా అంశాలపై గట్టిగానే హెచ్చరికలు పంపారు. అయినా సరే కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహార శైలిలో మార్పు రావడం లేదు. మరి ఈ సర్వే తోనైనా జాగ్రత్త పడతారా? లేదా? అన్నది తెలియాలి.

# అంతు చిక్కని కమల వ్యూహం

ఏలూరు : ఇతర రాష్ట్రాలతో పోలిస్తే భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కొత్త పంథాను ఎంచుకుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. అంతే కాదు వారికి పదవులను కేటాయించడంలోనూ ముందుంటున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ లోమాత్రం పూర్తి భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటుంది. గత కొన్నేళ్ల నుంచి బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో తీసుకున్న నిర్ణయాలను పరిశీలిస్తే పట్టు బిగించుకోవడానికి, పార్టీ బలోపేతానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అంతే కాకుండా పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని బలమైన సంకేతాలను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం క్యాడర్ లోకి పంపే ప్రయత్నం చేస్తుంది. సీనియర్ నేతలను కూడా పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులను కట్టబెడుతుండటం చర్చనీయాంశమైంది. పొరుగు రాష్ట్రమైన తెలంగాణను తీసుకుంటే అక్కడ ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పదవులు ఇచ్చారు. డీకే అరుణ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసి వచ్చినప్పటికీ ఆమెకు పార్టీ ఉపాధ్యక్షురాలిగా నియమించడమే కాకుండా తర్వాత పార్లమెంటు టిక్కెట్ కూడా ఇచ్చారు. అలాగే కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కూడా ఎంపీ సీటును కేటాయించారు. అదే మాదిరిగా టీఆర్ఎస్ లో సుదీర్ఘకాలం ఉండి వచ్చిన ఈటల రాజేందర్ కు కూడా ప్రాధాన్యత ఇస్తూ పార్లమెంటుకు ఎన్నికయ్యేలా చర్యలు తీసుకుంది. కాకపోతే తెలంగాణలోనూ కేంద్ర మంత్రి పదవులు మాత్రం పార్టీని నమ్ముకున్న వారికే ఇచ్చింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తొలి నుంచి బీజేపీలో కిందిస్థాయి నుంచి పనిచేసి వచ్చిన వారికి అవకాశం కల్పించింది. రాజ్యసభ స్థానం కూడా సుదీర్ఘకాలం పార్టీ కోసం పనిచేసిన లక్ష్మణ్ కు ఇచ్చింది. తమిళనాడులో కూడా అన్నాడీఎంకే నుంచి వచ్చిన నేతకు పార్టీ పగ్గాలు అప్పగించింది. అదే



తరహాలో ఆంధ్రప్రదేశ్ లోనూ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన పురంద్రీశ్వరికి, కన్నా లక్ష్మీనారాయణకు పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఇక మంత్రి పదవుల విషయానికి వచ్చే సరికి పార్టీలో కొత్తగా చేరిన వారికి కాకుండా బీజేపీ సిద్ధాంతాలను నమ్మిన వారికి అందలం ఎక్కించారు. రాష్ట్ర మంత్రిగా సత్యకుమార్ యాదవ్ ను ఎంపిక చేశారు. అలాగే కేంద్ర మంత్రి పదవి కూడా నరసాపురం నుంచి తొలి సారి ఎన్నికైన భూపతి రాజు శ్రీనివాసవర్మను ఎంపిక చేశారు. ఈ నిర్ణయాలన్నీ పార్టీ క్యాడర్ లో ఉత్సాహం నింపగా కూటమి లోని మిత్ర పక్షాలే ఒకింత ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న... తాజాగా విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంలో జరుగుతున్న ఉప ఎన్నికకు సంబంధించి కూడా ఎవరికీ తెలియని పేరున్న నేతను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడిగా నేడు బీజేపీకి చెందిన పాక వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. భీమవరానికి చెందిన పాక వెంకట సత్యనారాయణను అనూహ్యంగా బీజేపీ ఎంపిక చేసింది. పాక వెంకట సత్యనారాయణ బీజేపీ క్రమశిక్షణ సంఘం కమిటీ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఆయనను ఎంపిక చేయడంతో బీజేపీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన వారికి పదవులు ఇస్తున్నట్లయింది. పాక వెంకట సత్యానారాయణ ఎంపిక తో బీజేపీ స్ట్రాటజీఏందో అర్థమవుతుంది. బీజేపీ చాలా ముందు చూపుతో ఇలా వ్యవహరిస్తుందన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

## అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

చేశారు. రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించింది. ఆర్థిక కష్టాలు ఎన్ని ఉన్నా.. పది నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యం పాటిస్తూ ముందుకు సాగుతాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. అభివృద్ధి అమరావతికే పరిమితం కాదు.. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి జరుగుతుంది. విశాఖలో టీసీఎస్ రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. భోగాపురం విమానాశ్రయాన్ని శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5వేల కోట్లు పెట్టబడులు పెట్టనుంది. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయి” అని చంద్రబాబు నేతలకు తెలిపారు.

**‘మే’లోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం**

సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం పట్ల సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి వెళ్దామనుకుంటే.. భక్తుల దర్శనాలకు అంతరాయం ఏర్పడుతుందనే అమరావతి నుంచి సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని కేవలం ఈ ఘటనకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు చంద్రబాబు నేతలతో అన్నారు. అలాగే, క్యాడర్‌ని నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ నేతలకు సూచించారు. ప్రభుత్వానికి సంబంధించి ఏ కార్యక్రమం జరిగినా మూడు పార్టీల నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభించనున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కష్టపడే కార్యకర్తలను గుర్తించేందుకు నామినేటెడ్ పదవులు భర్తీ చేసుకున్నామన్నారు. మహానాడు కడపలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఏ ఎన్నిక జరిగినా ఎన్డీయే గెలవాలని నేతలకు సూచించారు. సాక్షి మీడియాలో వస్తోన్న కథనాలపై సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైకాపా నేతలు చేసేవన్నీ తప్పులేనని.. ఆ పార్టీ చేసినన్ని తప్పులు మరెవరూ చేయలేదని మండిపడ్డారు. ఆ పత్రికలో ప్రచారం చేసినవన్నీ అసత్యాలేనని అసహనం వ్యక్తం చేశారు.

## అప్పన్న సన్నిధిలో ఏడుగురు భక్తులు మృతి

-మొదటిపేజీ తరువాయి

చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అదేవిధంగా సంఘటనపట్ల ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కేంద్రం తరపున మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున ప్రధాని ప్రకటించారు. సింహాచలం ఆలయంలో ప్రకృతి వైపరీత్యం వలన భక్తులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం, బాధాకరమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి రామనారాయణరెడ్డి దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు.

**మృతి చెందిన వారు వీరే..**

విశాఖపట్నం మధురవాడకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పిల్లా మహేష్, పిల్లా శైలజ దంపతులు, హెచ్ బి కాలనీ విశాఖపట్నం కు చెందిన గుజ్జారి మహాలక్ష్మి, విశాఖపట్నం హెచ్బీ కాలనీ వెంకోజి పాలెం కు చెందిన పైలా వెంకటరత్నం, అంబాజీపేట, మాచవరం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు, అడవివరం సింహాచలం కు చెందిన ఎడ్ల వెంకటరావు, కొర్లపాటి వారి పాలెం, అంబాజీపేట మాచవరం కు చెందిన పత్తి దుర్గా స్వామి నాయుడు మృతి చెందినట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు.

## నెల్లూరులో కారు బీభత్సం.. ఆరుగురి దుర్మరణం

నెల్లూరు : కారు బీభత్సంతో బుధవారం జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కనే ఉన్న ఓ హోటల్‌లోకి కారు దూసుకెళ్లి ఆరుగురు మృతి చెందారు. మరో నలుగురికి గాయాలు కాగా చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. కొవూరు మండలం పోతిరెడ్డిపాలెంలో ఈ ఘోరం చోటు చేసుకుంది. మృతులంతా నారాయణ మెడికల్ కాలేజ్ స్టూడెం?ట్స్‌గా తెలుస్తోంది. పోతిరెడ్డిపాలెం వద్ద కారు బీభత్సం ఘటనలో మృతులు మెడిసిన్ సెకండ్ ఇయర్ చదువుతున్న నరేష్, అభిషేక్, జీవన్, యగ్నేష్, అభిసాయిలుగా పోలీసులు ప్రకటించారు. గాయపడిన నవనీత్ అనే విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇక.. ఈ దుర్ఘటనలో షాప్‌లో ఉన్న రమణయ్య సైతం మృతి చెందాడు. బుచ్చిరెడ్డిపాలెం లో ఓ నిశ్చితార్థ వేడుకకు హాజరై కారులో విద్యార్థులు తిరిగి వస్తుండగా ఈ ఘోరం జరిగింది. వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి హోటల్‌లోకి దూసుకెళ్లిందని ప్రత్యక్ష సాక్ష్యులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు

వియవాడ : ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సామాజిక పెన్షన్లలో భారీగా అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. వేల సంఖ్యలో అనర్హులను గుర్తిస్తున్నారు. వికలాంగుల పెన్షన్లలో ఇప్పటి వరకు 65వేల మంది అనర్హులను గుర్తించారు. పెన్షన్ల తనిఖీ పూర్తయ్యేనాటికి ఈ సంఖ్య మరింత పెరుగనుంది.ఏపీలో సామాజిక పెన్షన్ల తనిఖీలో తవ్వే కొద్ది అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అనర్హులకు పెన్షన్లు చెల్లిస్తున్నారని ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేయడంతో ఏపీ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ల తనిఖీ చేపట్టింది. వికలాంగులకు రూ.6 వేల నుంచి రూ.15వేల వరకు పెన్షన్లు చెల్లిస్తుండటంతో పెద్ద ఎత్తున అనర్హులు వాటిని దక్కించుకుంటున్నారు.ఏపీప్రభుత్వం అందిస్తోన్న సామాజిక పెన్షన్లను తప్పుడు ధృవీకరణ పత్రాలతో పొందుతున్నవారి డొంక కదులుతోంది. గత మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సామాజిక పెన్షన్లను వైద్య బృందాలతో తనిఖీ చేయిస్తోంది. ఈ క్రమంలో బోగస్ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్న వారిని పెద్ద సంఖ్యలో గుర్తించారు.ఏపీలో నెలకు రూ.6 వేలు నుంచి రూ.15వేల వరకు సామాజిక పెన్షన్లను చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో తొలిదశలో రూ.15వేల పెన్షన్లు పొందుతున్న వారిలో అనర్హులను గుర్తించి వాటిని తొలగించారు.రెండో దశలో మార్చి నుంచి రూ.6 వేల పెన్షన్ పొందుతున్న వారికి క్షేత్ర స్థాయి పరీక్షలు నిర్వహించిన అనర్హులను తొల గిస్తున్నారు. శారరీక వైకల్యంలో భాగంగా అయిదు విభా?గాల్లో ప్రతి నెల 8లక్షల మందికి రూ.6 వేల పెన్షన్ చెల్లిస్తున్నారు.ఈ ఏడాది ఫిబ్ర వరి నుంచి ఆరోగ్య శాఖ, సెర్ప్ అధికారుల బృందాలు వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నాయి. లబ్ధిదారులను ఎంపిక చేసిన ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వం సూచించింది.మొత్తం పెన్షనర్లలో 4లక్షల మంది ఆర్థోపెడిక్ సమస్యలు ఉన్న వారున్నారు. మిగిలిన వారిలో ఈఎన్టీ, కంటి చూపు లోపం, మానసిక వైకల్యం ఇతర సమస్యలున్న వారున్నారు.ఇప్పటి వరకు 3 లక్షల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేయగా వారిలో సుమారు 65 వేల మంది అనర్హులను గుర్తించారు. పది వేల మందికి వైకల్యం ఉన్నా.. పెన్షన్ పొందే స్థాయిలో శారీరక వైకల్యం లేదు.శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలో అనర్హులుఅధికంగా ఉన్నట్లు గుర్తించారు. నెల్లూరు, అనంత పురం, కర్నూలు, తిరు పతి జిల్లాల్లో అనర్హులు పట్టుబడుతున్నారు.అంగవైకల్యం, మానసిక, ఈఎన్టీ సమస్యలున్న వారికి నవంబర్ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. నెలకు రూ.15 వేల పెన్షన్ పొందే 24,091 మందిలో 7,256 మంది అనర్హులలను గతంలోనే గుర్తించారు. మిగిలిన 70% లో 31.29% మంది రూ.6వేల పెన్షన్‌కు మాత్రమే అర్హత ఉంది.తక్కువ వైకల్యం ఉన్న వారికి 40శాతానికి పైగా వైకల్యంగా నమోదు చేయడంతో వారికి రూ.6వేల పెన్షన్ లభిస్తోంది.

## నెల్లూరులో కారు బీభత్సం.. ఆరుగురి దుర్మరణం

నెల్లూరు : కారు బీభత్సంతో బుధవారం జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పక్కనే ఉన్న ఓ హోటల్‌లోకి కారు దూసుకెళ్లి ఆరుగురు మృతి చెందారు. మరో నలుగురికి గాయాలు కాగా చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. కొవూరు మండలం పోతిరెడ్డిపాలెంలో ఈ ఘోరం చోటు చేసుకుంది. మృతులంతా నారాయణ మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్‌గా తెలుస్తోంది. పోతిరెడ్డిపాలెం వద్ద కారు బీభత్సం ఘటనలో మృతులు మెడిసిన్ సెకండ్ ఇయర్ చదువుతున్న నరేష్, అభిషేక్, జీవన్, యగ్నేష్, అభిసాయిలుగా పోలీసులు ప్రకటించారు. గాయపడిన నవనీత్ అనే విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇక.. ఈ దుర్ఘటనలో షాప్‌లో ఉన్న రమణయ్య సైతం మృతి చెందాడు. బుచ్చిరెడ్డిపాలెం లో ఓ నిశ్చితార్థ వేడుకకు హాజరై కారులో విద్యార్థులు తిరిగి వస్తుండగా ఈ ఘోరం జరిగింది. వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి హోటల్‌లోకి దూసుకెళ్లిందని ప్రత్యక్ష సాక్ష్యులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## సంపాదకీయం

# అందుతున్న మేకిన్ ఇండియా ఫలాలు

మన పరిశ్రమలు కొత్త భారత్‌ను ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి. భారత పారిశ్రామిక రథానికి చోదక శక్తిగా పనిచేస్తున్నాయి. మేక్ ఇన్ ఇండియాకు అసలైన మోడల్ గా నిలుస్తున్నాయి. భారత్ మారుతోంది. ఒప్పుడు ఎన్నో దిగుమతులు.. ఇప్పుడు అన్నీ ఉత్పత్తులే. మేకిన్ ఇండియా నినాదం క్రమంగా ప్రతిఫలాలను ఇస్తోంది. ప్రధాని మోదీ కలలు సాకారమవుతుండడంతో పాటు.. దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోంది. 2014లో ప్రతిష్టాత్మకంగా మేకిన్ ఇండియాను లాంచ్ చేశారు మోదీ. భారత్‌ను ప్రపంచంలో టాప్ ఉత్పత్తి దేశంగా మార్చేందుకు కలలు కన్నారు. దీనికోసం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు దాని ప్రతిఫలాలను దేశం చూస్తోంది. 2014లో దేశంలో 80శాతం మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే పరిస్థితుల్లో ఉంటే.. ఇప్పుడు 99.9శాతం మొబైల్స్ ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. అంతేకాదు.. యూకే, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, సౌతాఫ్రికా వంటి దేశాలకు ఎగుమతులు కూడా సాగుతున్నాయి. డిఫెన్స్ ప్రొడక్షన్‌తోపాటు.. అంతరిక్షం, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ల తయారీ, నిర్మాణ రంగం, రైల్వే ఇన్‌ఫ్రాలోనూ అద్భుత ఫలితాలను సాధిస్తోంది.స్వదేశీ కంపెనీలైన పతంజలి, టాటా, అమూల్ వంటివి ఇండియన్ గ్రోత్ స్టోరీని మారుస్తున్నాయి.స్వదేశీ ఉద్యమం స్వాతంత్ర పోరాటంలో కీలకమైన ఘట్టం. ఇప్పుడు మరోసారి అదే స్వదేశీ ఉద్యమం.. భారత్ స్వయ సంవృద్ధి పయనాన్ని నిర్దేశిస్తోంది. ఇది ఆర్థిక స్వావలంబనను మాత్రమే కాదు.. జాతీయ గౌరవాన్ని, సాంస్కృతిక గుర్తింపును ఇనుమడింపజేస్తోంది. స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే భావన, తద్వారా జాతీయ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న ఆకాంక్ష ఈ మధ్య కాలంలో పెరుగుతోంది. ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిపే కార్యక్రమంలో అనేక స్థానిక పరిశ్రమలు నిరంతరం పనిచేస్తున్నాయి.భారత్ పరిశ్రమకు నిదర్శనంగా నిలిచే పతంజలి.. ఈ విషయంలో ఎంతో ముందడుగు వేసింది. బ్రాండ్ భారత్ ను ప్రమోట్ చేయడంలో ఎంతో ముందుంది. భారత్ ఆత్మ అయిన ఆయుర్వేదాన్ని ప్రపంచ దేశాలకు పెద్ద ఎత్తున తీసుకెళ్తోంది. స్వదేశీ పారిశ్రామికోద్యమంలో ప్రధానమైన 'మేడ్ ఇన్ ఇండియా ను పతంజలి తమ కోర్ బిజినెస్ ప్రిన్సిపల్‌గా పాటిస్తోంది. ప్రపంచానికి ఆయుర్వేదాన్ని అందించిన భారత్ నుంచి ఆ బ్రాండ్ తెలిసేలా పతంజలి.. ఆయుర్వేద, సహజ ఉత్పత్తులైన సబ్బులు, నూనెలు, ఔషధాలు, ఇతర ఆహార పదార్థాలను ఇంటింటికీ చేరుస్తోంది. గడచిన 15 ఏళ్లలో పతంజలిని ప్రతి ఇంటిలో ఉపయోగించే పేరుగా మలిచి అసలైన అర్థం చెప్పింది.అంతేకాదు.. వందేళ్లకు పైగా భారత్ ఇండస్ట్రీకి చిరునామాగా నిలిచిన టాటా గ్రూప్, రిలయన్స్ జియో, అమూల్ డైయిరీ వంటివి కూడా భారత్‌లోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పేరున్న ప్రొడక్టులు. బ్రాండ్ స్వదేశీ అన్నదాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారు. ఎక్కువగా స్వదేశీ ఉత్పత్తులు వాడమని ఆయన తరుచుగా చెబుతూనే ఉన్నారు. 2020 లోని ఓ ప్రసంగంలో స్వదేశీని ప్రచారం చేయడం అనేది మన మంత్రం కావాలి. మన ఉత్పత్తులను ఉపయోగించాలి. అదే ఆత్మనిర్భర భారత్‌కు అసలైన పునాది " అని ఆయన స్పష్టంగా చెప్పారు. రసాయన రహిత వ్యవసాయాన్ని చేపట్టాలని ఆయన తరచుగా చెబుతున్నారు. ఇది స్వావంలబంనలో ఓ భాగమన్నారు. ఈ నినాదం కేవలం ఆర్థిక బలోపేతానికి ఇచ్చింది మాత్రమే కాదు. సమాజిక, పర్యావరణ అంశాలను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రధాని ఆ పిలుపునిచ్చారు.ఇటీవల అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే స్వదేశీ ఆవశ్యకత మనకు అర్థం అవుతుంది. ఇది దిగుమతులపై పడుతున్న భారాన్ని తగ్గించడమే కాదు. మన స్థానిక రైతులు, కుటీర పరిశ్రమలు, కళాకారులకు చాలా ప్రోత్సాహాన్నిస్తుంది. స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలని ఇప్పటికే మొదలైన ఆలోచన మరింత బలోపేతం కావాలిసిన అవసరం ఉంది . స్వదేశీ ఉద్యమం కొనుగోలుకు సంబంధించిన నిర్ణయం మాత్రమే కాదు.. జాతి నిర్మాణానికి సంబంధించిన ఓ ముందడుగు. మేక్ ఇన్ ఇండియాతో, డిజిటలైజేషన్, సాంకేతిక పురోగతి అనేక రంగాలలో కూడా కనిపించింది. ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో స్వావలంబన పెరిగింది. మొబైల్ తయారీలో భారతదేశం అగ్ర దేశంగా మారింది. ఆపిల్, శాంసంగ్ సహా అనేక ఇతర ప్రపంచ కంపెనీలు భారతదేశంలో మొబైల్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేశాయి. 2014లో, భారతదేశంలో కేవలం 2 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేసేవి. ఇది 2020 నాటికి 200 కంటే ఎక్కువ యూనిట్లకు పెరిగింది.మేక్ ఇన్ ఇండియా రక్షణ రంగంలో స్వావలంబనను ప్రోత్సహించింది. భారతీయ కంపెనీలు ఇప్పుడు సైనిక పరికరాలు, ఆయుధాల ఉత్పత్తికి పెద్ద ఎత్తున సహకరిస్తున్నాయి. రక్షణ రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రభుత్వం 74 శాతానికి పెంచింది. తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్' సహా అనేక స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తి ఈ చొరవలో ముఖ్యమైన భాగం.మేక్ ఇన్ ఇండియా ఇతర ప్రధాన విజయాలు 2023-24లో రూ. 1.55 లక్షల కోట్ల విలువైన ఖాదీ విక్రయాలు పీఎల్ఐ పథకం కింద రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది 8.5 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించింది. 4 లక్షల కోట్లకు పైగా ఎగుమతులు పెరిగాయి. 2020లో టాయ్‌ల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేసినప్పటి నుంచి ఎగుమతులు 239 శాతం పెరిగాయి.

# వక్ఫ్ చట్టం.. భిన్న ఆలోచనలు




దేశంలో ముస్లిం సమాజానికి చెందిన ధార్మిక, సాంస్కృతిక, విద్యాసంస్థల నిర్వహణలో 'వక్ఫ్ బోర్డు' కీలక పాత్ర పోషిస్తుంది. స్వాతంత్ర్యం నుంచి ఇటీవలి '2025-వక్ఫ్ చట్టం' వరకు ఈ సంస్థ ఎన్నో మార్పులు, పలు అభివృద్ధి దశలను చవిచూసింది. మతపరమైన, సామాజిక, ఆర్థిక ప్రాము ఖ్యం కలిగిన వక్ఫ్ ఆస్తులను నియంత్రించడానికి, రక్షించడానికి భారత ప్రభుత్వం కృషిచేస్తున్నది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు 195 4- వక్ఫ్ చట్టం పునాది వేసింది. కాలక్రమేణా, పాలనను మెరుగుపరచడానికి, దుర్వినియోగాన్ని నిరోధించడానికి చట్టాలు నవీకరించబడినాయి. వక్ఫ్ సవరణ బిల్లు - 2025 పారదర్శకతను పెంచడం, నిర్వహణను బలోపేతం చేయడం, వక్ఫ్ ఆస్తులను రక్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నది. దీన్ని ఉమీద్ చట్టం అని పిలుస్తారు. 1995 చట్టం స్థానంలోకి ప్రస్తుత ఉమీద్ వక్ఫ్ చట్టం వస్తుంది. కేంద్ర న్యాయమంత్రి కిరెన్ రిజిజు చెప్పినట్టుగా మెరుగైన పర్యవేక్షణ, జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తూ పేరు మార్చబడింది. ఇస్లాం మతంలో వక్ఫ్ అంటే 'ధార్మిక ప్రయోజనాల కోసం దానం చేసిన ఆస్తి' అని అర్థం. ఇదొక నిర్దిష్ట ప్రయోజనం కోసం (సామాజిక సేవ, విద్య, వైద్యం మొదలైనవి) దేవునికి అంకితం చేయబడిన ఆస్తి. ఈ ఆస్తిని అమ్మడం లేదా బదిలీ చేయడం సాధ్యం కాదు. దాని ఆదాయం నిర్దిష్ట ధార్మిక లేదా సామాజిక ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. మతపరమైన ప్రయోజనాల కోసం శాశ్వతంగా భూములను ఇవ్వాలనుకునే లేదా దానం చేయాలనుకునే వారిని వకీఫ్ అంటారు. ఈ సమష్టి విరాళాలను వక్ఫ్ బోర్డు అని పిలిచే ఒకే సంస్థ కింద ఉంచుతారు. ముతవలి నేతృత్వంలోని దానం చేసిన భూములను ఈ వక్ఫ్ బోర్డు నిర్వహిస్తుంది. వక్ఫ్ బోర్డులపై విమర్శలు ఎందుకున్నాయంటే వక్ఫ్ చట్టం, ట్రస్ట్ చట్టాల మధ్య వ్యత్యాసం ఉన్నది. ట్రస్ట్ చట్టం తప్పనిసరికాదు, ప్రైవేటు ఉపయోగం కోసమే ఉద్దేశించబడినది. అయితే, వక్ఫ్ చట్టం శాశ్వతమైనది, దాతృత్వమైనది. 1913, 1923, 1954, 1955లలో చట్టాలు జరిగాయి. పార్లమెంటరీ ప్యానెల్ ప్రకారం వక్ఫ్ దేశంలో రక్షణ, రైల్వేల తర్వాత మూడవ అతిపెద్ద భూ యజమాని. దీనికి 9.4 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి , 8.4 లక్షల ఎకరాల స్థిరాస్తులున్నాయి. దీనికి కేంద్ర స్థాయిలో ఒక ప్రధాన బోర్డు ఉండగా, రాష్ట్ర స్థాయిలో 32 బోర్డులున్నాయి. 2006 రాజేందర్ సచార్ నేతృత్వంలోని కమిటీ వక్ఫ్‌పై ఒక ప్రత్యేక అధ్యాయాన్ని రాసి వక్ఫ్ చట్టంలోని దుష్ప్రభావాలను, ప్రధానంగా ఈ వక్ఫ్ ఆస్తులను తమ ప్రైవేటు ఉపయోగం కోసం ఉపయోగిస్తున్న ముతవలిల అవినీతి, భూ దోపిడీ, భూముల ఆక్రమణలను స్పష్టంగా పేర్కొన్నది. వక్ఫ్ ఆస్తులను సరిగ్గా ఉపయోగించుకుంటే రూ.12,000 కోట్ల జీవీఏ (స్థూల విలువ) సృష్టించబడి ఉండేదని, మైనారిటీ వర్గాలలో, ముఖ్యంగా ముస్లింలలో పేదరికాన్ని తొలగించవచ్చని, కానీ, అది రూ.163 కోట్లను మాత్రమే సృష్టించిందని పేర్కొన్నది. దేశంలోని ఏ కోర్టుకు వక్ఫ్ జవాబుదారీగా ఉండదు. వక్ఫ్ బోర్డులో కొన్ని ప్రధాన సంస్కరణలు కూడా ఉండాలని సచార్ పేర్కొన్నారు. 2025 చట్టంలో ప్రధాన అంశాలు ఇలా ఉన్నాయి. గతంలో వక్ఫ్‌ను డిక్లరేషన్ లేదా ఎండోమెంట్ (వక్ఫ్- అలాల్- అవులాద్) ద్వారా ఏర్పాటు చేయవచ్చు. గతంలో వక్ఫ్ ఆస్తిని విచారించి నిర్ణయించే అధికారం వక్ఫ్ బోర్డు కలిగి ఉన్నది. వక్ఫ్ సర్వేలు నిర్వహించడానికి సర్వే కమిషనర్లు, అదనపు కమిషనర్లు నియమించబడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వక్ఫ్ బోర్డులకు సలహా ఇవ్వడానికి కేంద్ర వక్ఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేసింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యులందరూ ముస్లింలుగా ఉండాలి, కనీసం ఇద్దరు మహిళా సభ్యులు కూడా ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడైనా వక్ఫ్ ఖతాలను ఆడిట్ చేయవచ్చు. సున్నీ, షియా వర్గాలకు ప్రత్యేక వక్ఫ్ బోర్డులున్నా ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమమైనది. కోర్టులలో దాని నిర్ణయాలకు వ్యతిరేకంగా అప్పీళ్లు నిషేధించబడ్డాయి. ఇప్పుడు కొత్త ఉమీద్ చట్టం పన్ను పర్యవేక్షణ, న్యాయ పర్యవేక్షణ, ప్రభుత్వ పర్యవేక్షణను మార్చింది. దాతలు కనీసం ఐదేండ్లు ముస్లింలను ఆదరిస్తూ ఉండాలి, ఆస్తిని కలిగి ఉండాలి. వక్ఫ్‌గా గుర్తించబడిన ఏదైనా ప్రభుత్వ ఆస్తి వక్ఫ్‌గా నిలిచిపోతుంది. యాజమాన్య వివాదాలను కలెక్టర్ పరిష్కరిస్తారు, అతను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తాడు. రాష్ట్ర రెవెన్యూ చట్టం ప్రకారం సర్వేలు నిర్వహించడానికి, పెండింగ్‌లో ఉన్న సర్వేలు ఆదేశించడానికి కలెక్టర్లకు అధికారం ఉంటుంది. కొత్తగా సృష్టించబడిన వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులను చేర్చవచ్చు, బోర్డును మార్చవచ్చు. బోహ్రా ఆగాఖానీ కమ్యూనిటీల నుంచి ఒక్కొక్క సభ్యునికి సమాన స్థలాన్నిస్తుంది (రాష్ట్రంలో వక్ఫ్ ఉంటే) ట్రిబ్యునల్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఇప్పుడు వక్ఫ్ మౌఖిక రూపంలో కాకుండా డాక్యుమెంట్ రూపంలో చేయాలి కానీ స్వాతంత్ర్యం నుంచి వక్ఫ్ మౌఖిక రూపంలో ఉంటూ వచ్చింది. ల్యాండ్ సర్వేయర్‌గా జిల్లా కలెక్టర్‌ను కంపోజ్ చేయడమనేది ప్రభుత్వం ముస్లింల వ్యక్తిగత చట్టాలలోకి ప్రవేశించడం లాంటిది. ఇది ప్రధానంగా షరియా ద్వారా నిర్వహించబడుతుంది. 6 నెలల్లో పోర్టల్ నిర్వహణ, భూముల గురించి డేటా, వారసత్వం.. మొదలైనవి నిర్వహించడం చాలా కష్టమైన పని. కొంతమంది విద్యావేత్తలు కేంద్రం వక్ఫ్ ప్రధాన భూములపై దృష్టిపెట్టిందని విమర్శిస్తున్నారు. అయితే ఉమీద్ చట్టంలోని కొన్ని చర్యలను ముస్లిం సమాజం కూడా స్వాగతిస్తున్నది. మహిళా ముస్లింలతో బోర్డు పునఃరూపకల్పనను నల్సార్ మాజీ వైస్ చాన్స్‌లర్ ముస్తఫా స్వాగతించారు. రికార్డులు వక్ఫ్ భూముల డిజిటలైజేషన్‌ను అంగీకరించారు. కానీ 6 నెలలు చాలా తక్కువని అతను భావించినట్టుగా ముస్లిం సమాజం, ప్రభుత్వం ఎక్కడ ఎప్పుడు సమస్య తలెత్తినా చేతులు కలిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని కూడా ప్రభుత్వానికి ఆయన సూచిస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టుగా భారతదేశం గొప్ప వైవిధ్యానికి నిలయం. దీనిలో ప్రజలు చాలా విభిన్నమైన, రంగురంగుల దేశాన్ని రూపొందిస్తారు. ఈ కాలంలో ప్రతి అంశం మారుతున్నది. వక్ఫ్ బోర్డు కూడా దాని ఆస్తులను ఆధునీకరించి, హేతుబద్ధీకరించాలి. దాని సభ్యుల శ్రేయస్సు కోసం ఉపయోగించాలి. దీనిని ప్రత్యర్థి వాదానికి అవకాశంగా తీసుకోవాలి.

# పాక్ పాచికల్ని పారనీయొద్దు!



పహల్గామ్‌లో 26 మంది నిండు ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రదాడిపై ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనన్న అభిప్రాయం రోజురోజుకూ దేశంలో బలపడుతుండగా పాకిస్తాన్ మరింత రెచ్చగొట్టేలా మాట్లాడుతోంది. మొదటి నాలుగు రోజులూ ఉలకని, పలకని ఆ దేశం అటుతర్వాత 'తటస్థ దర్యాప్తు' రాగం అందుకుంది. ఆ మర్నాడే అణు బెదిరింపులకు దిగింది. మరోపక్క భద్రతా మండలిలో చడీచప్పుడూ లేకుండా లాబీయింగ్ సాగించి తన పాచిక పారేలా చూసుకుంది. ఇక్కడే మన లోపం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని 'తీవ్రంగా' ఖండిస్తు న్నట్టు తీర్మానం చెబుతున్నా అందులో దాడికి కారణమైన 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) సంస్థ పేరు ప్రస్తావనే లేకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. చైనా ఎప్పటిలాగే పాకిస్తాన్ వాదనతో శ్రుతి కలిపింది. కానీ మన కు చాలా సన్నిహితుడనుకున్న డోనాల్డ్ ట్రంప్ ఏలుబడి అమెరికాలో మొదలైనా పాక్‌తో ఆ దేశం అంటకాగుతున్న వైనం దిగ్భ్రాంతికరం కాదా? ఈమధ్యకాలంలో బలూచిస్తాన్‌లో రైలును దారిమళ్లించి అనేకుల్ని హతమార్చిన ఉదంతంలో భద్రతామండలి అందుకు కారణమైన బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పేరు ప్రస్తావించింది. 2019లో పుల్వామాలో జరిగిన ఉగ్రదాడి ఉదంతంలో సైతం జైషే మొహమ్మద్ (జేఈఎం) ప్రమేయాన్ని మండలి తీర్మానం ఎత్తి చూపింది. కానీ ఇప్పుడేమైంది? ఇక్కడికొచ్చేసరికి ఈ నీళ్ల నములుడు దేనికి? అమెరికా రూపొందించిన తీర్మానంలో తొలుత ప్రస్తావనకొచ్చిన టీఆర్ఎఫ్ పేరు ఎందుకు ఎగిరిపోయింది? ఏ సంస్థనూ మాటమాత్రంగానైనా ఖండించటానికి ముందుకురాని తీర్మానం 'అంతర్జాతీయ శాంతికీ, భద్రతకూ విఘాతం కలిగించే ఉగ్ర ఘాతుకాలపై అన్నివిధాలుగా పోరాడతాం' అని బడాయి పోవటం చిత్రం కాదా! ఆ ఘనకార్యం మేమే చేశామని విర్రవీగిన సంస్థ పేరెత్తటానికి మండలికున్న అభ్యంతర మేమిటి? అఫ్గాన్‌లో సోవియెట్ సైన్యాన్ని ఎదుర్కొనటానికి అమెరికా ఆశీస్సులతో ఉగ్రవాద శిబిరాలు నడిపిన పాపిష్టి చరిత్ర తమకుందని ఈమధ్యే పాక్ రక్షణమంత్రి అంగీకరించాడు. తాజా పరిణామాల నేపథ్యంలో అలాంటి లాలూచీ ఇంకా కొన సాగుతున్నదనుకోవాలా? ప్రధాని నరేంద్ర మోదీ మొన్న బిహార్‌లో కావొచ్చు... తాజాగా 'మన్ కీ బాత్'లో కావొచ్చు, పహల్గామ్ ఉదంతంలో బాధితులకు సరైన న్యాయం దక్కేలా చేస్తామని స్పష్టం చేశారు. పాత్ర ధారుల్ని, సూత్రధారుల్ని తీవ్రాతితీవ్రంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. మంచిదే. అయితే ఈ కృషి బహుముఖాలుగా వుండాలి. ఉగ్రవాదుల్ని పట్టి బంధించటానికి ప్రయత్నించటంతో పాటు అంతర్జా తీయంగా పాక్‌ను ఏకాకిని చేయటానికి కృషి చేయాలి. ఉగ్రసంస్థల్ని కిరాయి ముఠాలుగా వాడుకుంటున్న దాని నైజాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టాలి. పాకిస్తాన్ తెరవెనకుండి భద్రతామండలి తీర్మానంలో చేయించిన మార్పులు చిన్నవేమీ కాదు. ఉగ్ర సంస్థ టీఆర్ఎఫ్‌తో పాక్ సర్కారు ఎంతగా చెట్టపట్టాలు వేసుకున్నదో మండలిలో జరిగిన పరిణామాలే తేటతెల్లం చేస్తున్నాయి. తీర్మానంలో టీఆర్ఎఫ్ ప్రస్తావన లేకుండా చేసిన క్షణాల్లోనే ఆ ఉగ్ర సంస్థ తన పాత ప్రకటన 'అధికారికమైనది' కాదంటూ స్వరం మార్చటం గమనించదగ్గది. దాడి జరిగిన వెంటనే తామే అందుకు కారకులమని చెప్పిన ఆ సంస్థ మండలిలో పాక్ వాదనకు అనుగుణంగా ఆ ప్రకటన తమది కాదనటమే కాదు... నింద మోపటం కోసం భారత సైన్యం కావాలని చేసిన పనిగా ఆ ఉదంతాన్ని వక్రీకరించే ప్రయత్నం చేసింది. లష్కరే తోయిబా విషపుత్రిక అయిన టీఆర్ఎఫ్ 2020 నుంచీ జమ్మూకశ్మీర్‌లో అనేక దాడులకు పాల్పడుతోంది. ఆ సంస్థను మన దేశం నిషేధించింది కూడా! ఏదో విధంగా మన దేశాన్ని ఇబ్బందులపాలు చేయటం కోసం ఏళ్ల తరబడి స్వయంగా నిర్మించిన ఉగ్రవాద సాలెగూటిలో తానే చిక్కుకుని పాకిస్తాన్ తరచు విలవిలలాడుతోంది. 2015లో పెషా వర్ కంటోన్మెంట్ ప్రాంతంలోని పాఠశాలపై ఉగ్రవాదులు ఒక్కుమ్మడిగా విరుచుకుపడి 140 మంది బాలబాలికల్ని కాల్చిచంపారు. ఆ మరుసటి ఏడాది క్వెట్టాలో పోలీసు శిక్షణ కేంద్రం ఆవరణలోకి ప్రవేశించి 60 మందిని హతమార్చారు. ఒక యూనివర్సిటీపై దాడికి దిగి ప్రొఫెసర్‌తోపాటు 20 మంది విద్యార్థుల ప్రాణాలు తీశారు. ఈ మాదిరి ఉదంతాలు ఎన్నెన్నో. అయినా పాకిస్తాన్ వైఖరిలో ఆవగింజంతైనా మార్పు లేదు. పశ్చాత్తాపం అసలే లేదు. పహల్గామ్ దాడిని ఖండించకుండా పర్యాటకులు ప్రాణాలు కోల్పోవటం విచారకరమంటూ ప్రకటన చేసి చేతులు దులుపుకుంది. పాకిస్తాన్ తీరు మారదని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దబాయింపు చూస్తే తెలుస్తుంది. ఉగ్రదాడిపై ఆయనగారికి 'తటస్థ, పారదర్శక, విశ్వసనీయ' దర్యాప్తు కావాలట! అసలు తన ఎన్నికే సంశయాస్పదమైంది. పాక్ సైన్యం అండదండలతో అందలమెక్కిన చరిత్ర షెహబాజ్‌ది. 2016నాటి పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఇరు దేశాల సంయుక్త దర్యాప్తును నీరు గార్చిందెవరు? పాక్ ప్రతినిధులు మన దేశం వచ్చి దర్యాప్తులో పాల్గొని వెళ్లగా, మన ప్రతినిధి బృందాన్ని మాత్రం పాక్ గడ్డపైకి అనుమతించని వైనం, తాము సేకరించిన సాక్ష్యాలను భారత్‌తో పంచుకోని తీరు షెహబాజ్ మరిచారా? 2008 నాటి ముంబై పేలుళ్ల ఉదంతంలో ఇచ్చిన సాక్ష్యాధారాలకు ఏ గతి పట్టించారో గుర్తులేదా? అణ్వాయుధ దాడికి సిద్ధమంటూ బెదిరింపులకు దిగుతున్న పాక్ దుష్ట పన్నాగాలను ప్రపంచ దేశాలకు తెలియజెప్పాలి. అందుకు దౌత్యపరంగా మరింత కృషి చేయాలి. దాంతోపాటు అన్నివిధాలా సంసిద్ధతలు పెంపొందించుకోవాలి. సామాజిక మీడియాలో కశ్మీరీలపై విద్వేషాన్ని కక్కే అవాంఛనీయ శక్తుల ఆటకట్టించాలి. ఇది కలసికట్టుగా నిలబడాల్సిన కాలమని చాటాలి.

# ప్రఖ్యాత మెజీషియన్, మ్యాజిక్ స్టార్ బోస్‌కు హరివిల్లు సంస్థ సన్మానం.


**పాలకొల్లు. ఏప్రియల్ 30. ప్రజాజ్యోతి (కొట్టి రామం.)** భీమవరం పట్టణానికి చెందిన ప్రఖ్యాత ఇంద్రజాలికుడు,రచయిత, మ్యాజిక్ స్టార్, కళారత్న డాక్టర్ బోస్ ను పాలకొల్లు లోని హరివిల్లు సాంస్కృతిక సంస్థ స్థానిక లయన్స్ క్లబ్ కాంప్లెక్స్ లో మంగళవారం రాత్రి నిర్వహించిన అభినందన సభలో ఘనంగా సన్మానించింది. సన్మాన సభకు హరివిల్లు వ్యవస్థాపక అధ్యక్షులు వంగా నరసింహారావు అధ్యక్షత వహించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ డాక్టర్ బోస్ గారు ఇంద్రజాలం రంగానికి, ప్రజలలో ఉన్న మూఢనమ్మకాలను తొలగించడానికి మ్యాజిక్ ద్వారా ప్రజలను చైతన్యపరచి మంచి సమాజం కోసం ఎనలేని కృషి చేశారని, మ్యాజిక్ సామాన్యుడికిఅందుబాటులోకివచ్చేలా అనేక రచనలు చేసారని, అనేక పత్రికలు నడిపి ఎందరో శిష్యులను తయారు చేసివారికి మార్గదర్శకులు గా నిలిచారని, అందుకే వారు ప్రభుత్వ,ప్రభుత్వేతర పురస్కారాలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బిరుదులు, సన్మానాలు పొందారని కొనియాడారు. ఈ సందర్భంగా బోస్ శిష్య బృందం మధు తదితరులు చేసిన ఇంద్రజాల ప్రదర్శన సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో జనవిజ్ఞావేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ కార్యదర్శి జె. రామలక్ష్మణ్ కొబ్బరికాయల వర్తక సంఘం అధ్యక్షులు కటారి నాగేంద్రకుమార్ చాంబర్స్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కనుమూరి సీతారామరాజు మ్యాజిక్ మాస్టర్ డాక్టర్ మధు



,వీరవాసరం కళాపరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ తోలేరు కళాపరిషత్ అధ్యక్షులు చెవాకుల సత్యనారాయణమూర్తి కలిదిండి కృష్ణవర్మ, పెన్మెత్స జగపతిరాజు,పప్పుల దుర్గేశ్,గంటా నాయుడు,రాయి సూరిబాబు, మండెలపెద్ద,అంబటి రాజు,శివాల రామారావు, చెవాకుల నరేష్ బాబు, చేగొండి రంగారావు, ఎల్ బి కె మూర్తి రాజు, సి వి వి సత్యనారాయణ మూర్తి, జి ఎస్ ఎన్ మూర్తి,కొల్లి నరసింహ మూర్తి పుత్సలనాగలింగేశ్వరరావు,వంగా వంశీ రాజాతాతయ్య, కానూరి జి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కార్యశాలలో పాల్గొన్న ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్




**ఏప్రిల్ 30,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** విద్యార్థులకు భవిష్యత్తు ఉద్యోగ అవసరాలకు తగ్గట్లు నైపుణ్యాలు అందించాలి అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సి. హెచ్. అప్పారావు స్పష్టం చేశారు.బుధవారం న్యూ ఢిల్లీలో ప్రారంభమైన పీఎం - యు ఎస్ హెచ్ ఏ జాతీయ కార్యశాలలో ఆయన పాల్గొనీ "ఉద్యోగ భవిష్యత్తు %ఙ% నూతన రంగాల్లో కోర్సులు" అనే అంశంపై ప్రసంగం చేశారు.ఈ కార్యక్రమాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ రెండు రోజులు (ఏప్రిల్ 30 మరియు మే 1) నిర్వహిస్తున్న సందర్భంగా వారు యస్వీయూ పక్షాన సమన్వయకులుగా నియమించబడ్డారు. ఈ సెషన్‌లో బెంగళూరు,లక్నో ,పంజాబ్ వీర్ నర్మద్ సౌత్ గుజరాత్ ,షహీద్ మహేంద్ర కర్మ విశ్వవిద్యాలయాలు భాగస్వాములయ్యాయి. ఉపకులపతి తన ప్రసంగంలో: కొత్త టెక్నాలజీ, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ వంటి రంగాలలో కొత్త కోర్సులు తీసుకురావాలని, విద్యార్థులకు భవిష్యత్తు ఉద్యోగ అవసరాలకు తగ్గట్లు నైపుణ్యాలు అందించవలసిన దిశగా పనులు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. విద్య, పరిశ్రమల మధ్య అనుసంధానం పెంచి, పరిశ్రమలతో కలిసి కోర్సులు రూపొందించడం, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు చేయించటం వల్ల విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం పెరుగుతుందని తెలిపారు.ఉపాధ్యాయుల శిక్షణ, డిజిటల్ మాధ్యమాల వాడకం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలన్న అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రూసా కో ఆర్డినేటర్ ఆచార్య రమశ్రీ,, రూసా సిఇఓ,వంశీ రాయల కూడా పాల్గొన్నారు. వీరు క్లస్టర్ విశ్వవిద్యాలయాల తరఫున ప్రదర్శన సిద్ధం చేయడంలో ముఖ్యపాత్ర పోషించారు. ఈ ప్రదర్శనకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అధికారులు, యూజీసీ సభ్యులు, ఇతర విశ్వవిద్యాలయాల ప్రతినిధులు మంచి స్పందన చూపించారు.

## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఎస్ పి యం వి వి)లో

# ఐడియథాన్-2025 పోటీలు





**ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి ఆధ్వర్యంలో "ఐడియథాన్%-%2025 "స్థిరమైన పర్యావరణానికి నూతన ఆవిష్కరణలు" అనే అంశంపై ఆవిష్కరణ ప్రదర్శన పోటీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం "పీఎం - ఉష, యాక్టివిటీ-24" కింద (టి ఓ సి ఐ సి) (డి ఎస్ ఐ ఆర్ - (ప్రిస్మ్), న్యూ ఢిల్లీ సహకారంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి (టి ఓ సి ఐ సి) (డి ఎస్ ఐ ఆర్ - (ప్రిస్మ్) కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి. జోస్న సహ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి. సుజాత నిర్వాహకులుగా వ్యవహరించారు ఈ కార్యక్రమాన్ని ఐఐఎస్‌సీ బెంగళూరుకు చెందిన సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ ప్రధాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ హెచ్.ఎన్. చాణక్య గారు ప్రారంభించారు. వారు పర్యావరణ పరిరక్షణ కోసం స్థిరమైన వనరులను వినియోగించడంపై ఒక ప్రేరణాత్మక ముఖ్యోపన్యాసం ఇచ్చారు. వారి ప్రసంగం యువ ప్రతిభావంతులను శాస్త్రీయ దృష్టితో సాంకేతిక పరిష్కారాలపై ఆలోచించేందుకు ప్రేరేపించింది. దేశవ్యాప్తంగా ఉన్న పలు విద్యా సంస్థలకు చెందిన వివిధ విభాగాల నుండి 51 బృందాలుగా ఏర్పడిన 90 మంది పాల్గొన్నారు. పోటీలను మరింత లక్ష్యపూర్వకంగా నిర్వహించేందుకు లైఫ్ సైన్సెస్, మల్టీడిసిప్లినరీ, ఇంజనీరింగ్ అనే మూడు విభాగాలుగా బృందాలను విభజించారు. పోటీలను విశ్లేషించేందుకు విశిష్ట న్యాయనిర్ణేతల బృందం రూపొందించబడింది: డా. మామిల్ల రవిశంకర్ (ఐఐటీ తిరుపతి), డా. అంజలిష్ సక్సేనా (ఐజర్ తిరుపతి), పి. శివాజీ (పర్యావరణ కార్యకర్త, తిరుపతి), ప్రొఫెసర్ జె. కాత్యాయని, ప్రొఫెసర్ ఎం. విద్యావతి, డా. జె. సూర్య కుమార్ (సీఈఓ టి బి ఐ, తిరుపతి) లు భాగంగా ఉన్నారు. బృందాల ఆవిష్కరణలను వినూత్నత, సాధ్యకత, సామాజిక ప్రభావం అనే ప్రమాణాల ఆధారంగా మదింపు చేశారు. ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాలను పొందిన బృందాలకు నగదు బహుమతులు అందజేయబడ్డాయి . మొదటి బహుమతి ?10,000, రెండవ బహుమతి ?6,000, మూడవ బహుమతి ?3,000. అంతేకాకుండా, ప్రత్యేక న్యాయనిర్ణేతల బహుమతిగా ?1,000ను కూడా వాలెడిక్టరీ కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ పి యం వి వి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజని అధ్యక్షత వహించారు. "ఐడియథాన్%-%2025" యువ ఆవిష్కర్తలలో సృజనాత్మకతను, అంతరశాఖల మధ్య సమన్వయాన్ని, వ్యాపారవేత్తలుగా ఆలోచించే శక్తిని అభివృద్ధి చేసే ఓ చైతన్యవంతమైన వేదికగా నిలిచింది. ఈ విశ్వవిద్యాలయం భవిష్యత్తులోను ఇలాంటి స్థిరత్వం, శాస్త్రీయ దృక్పథం, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంలో ముందుంది

## సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో విషాదం బాధాకరం

**కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపిన...,. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లజయరాం,**



**ప్రజా జ్యోతి (బూర్జ)** హిందువుల ఆరాధ్యదైవం సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో జరిగిన పెను విషాదం బాధాకరమని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం ఆవేదన వ్యక్తం చేసారు. ఈమేరకు మృతిచెందిన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం వద్ద గోడ కుప్ప కూలి 8 మంది భక్తులు మృతి చెందడం, పలువురు గాయపడడం అత్యంత విచారకరమని అన్నారు. స్వామివారి నిజరూప దర్శనానికి వచ్చిన భక్తులు ఇలాంటి దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.ఇటీవల కలియుగ ప్రత్యక్ష దైవం అయిన శ్రీవారి వైకుంఠ దర్శన టోకెన్లు జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట ఘటన మరువక ముందే నేడు సింహాచలం చందనోత్సవంలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందటం హైందవ సమాజానికి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా కొల్ల జయరాం తెలియజేశారు

## సింహాచలం అప్పన్నకు టీటీడీ చైర్మన్ పట్టువస్త్రాల సమర్పణ



**ఏప్రిల్ 30,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి/సింహాచలం** ప్రముఖ పుణ్యక్షేత్రమైన విశాఖపట్నం సమీపంలోని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి(అప్పన్న) టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు బుధవారం పట్టువస్త్రాలు సమర్పించారు. టీటీడీ 1996వ సంవత్సరం నుంచి టీటీడీ తరుపున శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. దేశంలోని అన్ని నరసింహస్వామి క్షేత్రాల్లో సింహాచలం అతి ప్రాచీనమైనదని, స్వామివారు ఇక్కడ స్వయంభువుగా వెలిశారు. సింహగిరిపై కొలువైన సింహాద్రి అప్పన్న చందనోత్సవం వేకువజామున వైభవంగా ప్రారంభమైంది. సింహాచలం అప్పన్న విగ్రహం ఏడాది పొడవునా చందనంతో కప్పి ఉంటుంది. సంవత్సరంలో 12 గంటలు మాత్రమే చందనం పూత లేకుండా స్వామివారు దర్శనమిస్తారు. పవిత్రమైన అక్షయతృతీయ రోజున స్వామివారి విగ్రహానికి చందనం పూత తొలగించి తిరిగి పూస్తారు. చందన యాత్ర లేదా చందనోత్సవం పేరిట ప్రతి ఏటా వైశాఖమాసంలో ఈ ఉత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవేంకటేశ్వరస్వామివారి తరఫున టీటీడీ చైర్మన్ పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బొక్కసం ఇన్ ఛార్జ్ గురు రాజ్ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎలిఫెంట్ టాస్క్ ఫోర్స్ తో అద్భుతమైన ఫలితాలు



**ఏప్రిల్ 30,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** ఇటీవలే చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండలంలో,పాకాల మండలంలో ఏనుగుల గుంపు హల్చల్ చేసిన విషయం విదితమే.ఈ ఏనుగుల దాడితో చిన్నగొట్టిగల్లు మండలంలో రైతు సిద్దయ్య చనిపోవడంతో విషయాన్ని సీరియస్ గా తీసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో తిరుపతి సర్కిల్ అటవీ సంరక్షణ అధికారి సెల్వం పర్యవేక్షణలో తిరుపతి డి.ఎఫ్.ఓ వివేక్ ఆధ్వర్యంలో ఎలిఫెంట్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశారు. కార్యాచరణలో దిగిన టాస్క్ ఫోర్స్ వారు ఏనుగుల గుంపును భాకరపేట అటవీ ప్రాంత పరిధిలోని దేవరకొండ ఫారెస్ట్ బీట్ లోకి చాక చక్యంగా తరిమేశారు. ఫారెస్ట్ అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమంతో అటవీ ప్రాంతం సమీప గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## మాజీ స్పీకర్ వ్యక్తిగత సహాయకుని గృహప్రవేశం





**శ్రీకాకుళం ( ఆమదాలవలస ),ప్రజా జ్యోతి న్యూస్ :** మాజీ స్పీకర్ వైసిపి రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, మాజీ మంత్రి తమ్మినేని సీతారాం వ్యక్తిగత సహాయకులు బొడ్డేపల్లి సూర్యారావు గృహప్రవేశ వేడుకలు బుధవారం ఘనంగా జరిగింది. సూర్యారావు కుటుంబ సభ్యులు, సన్నిహిత సంబంధీకులు నడుమ గృహప్రవేశం ఘనంగా జరిగింది.సత్యనారాయణ స్వామి వారి వ్రతం,ఈ సందర్భంగా నిర్వహించారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులతో సహా గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. శ్రీకాకుళం కొత్త రోడ్డు సమీపంలో నిర్మించిన నివాసంలో తన కుటుంబ సభ్యులతో సహా హాజరైన తమ్మినేని, సత్యనారాయణ స్వామి వారిని నమస్కరించుకున్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో తనతో పాటుగానే,వెన్నంటి ఉంటున్న బొడ్డేపల్లి సూర్యారావు నిబద్ధతకు మారుపేరు అన్నారు.తని కుటుంబ సభ్యులు యావత్తు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,దేవుని కరుణ కటాక్షాలు సిద్ధించాలని, తను ఆకాంక్షిస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కిలాన సూర్యారావు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** వైకాపా పార్టీ అధినేత , రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విజయవాడ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కిలాన సూర్యారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి , శాలువాతో సత్కరించారు. సూర్యారావు తో పాటు ఆమదాలవలస నియోజకవర్గం సమన్వయ కర్త చింతాడ రవికుమార్ ఉన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన వ్యక్తి సింగన ఓబుల్ రెడ్డి






**-యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు.**

**బద్వేల్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** 41 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తి సింగన ఓబుల్ రెడ్డి అని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం బద్వేలులోని స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో గోపవరం మండల విద్యాశాఖాధికారి పి.రఘురామిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సింగన ఓబుల్ రెడ్డి పదవి విరమణ సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తి పట్ల అంకిత భావం, సమయపాలన, క్రమశిక్షణ, ఓర్పుగా నేర్పుగా పనిచేసే వ్యక్తిత్వం ఓబుల్ రెడ్డికే స్వంతమన్నారు. 41 సంవత్సరాలు విద్యా క్షేత్రంలో ఉపాధ్యాయునిగా పనిచేసి ఎంతోమందిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఘనత ఓబుల్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఇటు ఉపాధ్యాయునిగా, అటు ఉపాధ్యాయ సంఘం నాయకునిగా సమన్వయంతో ముందుకు సాగుతూ విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలోనూ, ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించడంలోనూ క్రియాశీలకంగా వ్యవహరించాడన్నారు. నేటి ఉపాధ్యాయలోకం సింగన ఓబుల్ రెడ్డి లాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా మాట్లాడుతూ జిల్లాలో యుటిఎఫ్ ఉద్యమాన్ని నిర్మించడంలో సింగన ఓబుల్ రెడ్డి పాత్ర గణనీయమైనదన్నారు. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా ఎన్ని ఆటుపోటులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగిన ధీరోదాత్తుడన్నారు. యుటిఎఫ్ లో మండల అధ్యక్షునిగా ప్రస్థానాన్ని ప్రారంభించిన సింగన ఓబుల్ రెడ్డి జిల్లా అధ్యక్షునిగా, జిల్లా గౌరవాధ్యక్షునిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నో ఉన్నతమైన పదవులు నిర్వహించారన్నారు. పదవులకు వన్నెతెచ్చిన ఆదర్శ వ్యక్తిగా నిలిచాడని ఆయన సేవలను కొనియాడారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్, ఎస్టీయూ జిల్లా నాయకులు చల్లా నరసింహారెడ్డి, డెమొక్రటిక్ పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రవిశంకర్ లు మాట్లాడుతూ సింగన ఓబుల్ రెడ్డి పదవీ విరమణ ఉపాధ్యాయ లోకానికి తీరని లోటన్నారు. మృదు స్వభావిగా, స్నేహశీలిగా పేరుపొందిన ఓబుల్ రెడ్డి అజాతశత్రువుగా నిలిచాడన్నారు. ఆయన పదవీ విరమణ అనంతరం కూడా సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్.చెన్నయ్య, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, గౌరవ అధ్యక్షుడు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షుడు వై.రవికుమార్, ప్రధానోపా ధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి పీఆర్టీయూ జిల్లా నాయకులు పి.గోపాల్ రెడ్డి, ఎస్టీయూ జిల్లా సీనియర్ నాయకులు వెంకటరమణయ్య, పి.వి.కృష్ణారెడ్డి ఆపస్ జిల్లా నాయకులు సుబ్బరాయుడు, వెంకటరామిరెడ్డి, ఎంఈఓ ఎం.సునీల్ కుమార్, విశ్రాంత ఎంఈఓలు శీలం గంగన్న, రామచంద్రారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు ఏ.వి.రమణయ్య, విజయ కుమారి, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసులు, సత్యానంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మా ధాన్యాన్ని కనుగోలు చెయ్యండి రైతుల ఆవేదన

**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం,ఏప్రిల్30ల ప్రజాజ్యోతి న్యూస్** వరి పంట





కోసి వారం రోజులు అవుతున్న గాని తాళ్లపూడి మండల రైస్ మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని చేతికి అందివచ్చిన పంట అకాల వర్షాల కారణంగా తడిసి ముద్దవుతుందని తాడిపూడి గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లు ధాన్యం తీసుకోకపోవడంతో రోడ్లపై రాశిగా పోసి ఉంచడం జరిగిందని. పంట కోసి సుమారు వారం రోజులు కావస్తున్న గోనే సంచులు అందుబాటులో లేవని, జట్టు కూలీలు లేరని రైస్ మిల్లర్లు చెబుతున్నారని గోగ్గోలు పెడుతున్నారు. ఇదే కాకుండా రైస్ మిలర్లు వారి టార్గెట్లు పూర్తయ్యాయనిఅంటున్నారని ఆరిపోయిన ధాన్యం వర్షం వల్ల తడిసిన కారణంగా మరలా ఆరబెట్టడానికి కూలీలకు రెండవసారి అదనంగా ఖర్చు పెట్టవలసి వస్తుందని రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా మా గోడు విని కోసిన ధాన్యాన్ని తరలించే చర్యలు తీసుకోవాలని అధికారులను రైతులు విన్నవించుకుంటున్నారు ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వం ఇచ్చే ధర కంటే తక్కువ ధరకు ధాన్యాన్ని దళారులు అడగడం విశేషం

## విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలి

**మండల విద్యాశాఖ అధికారి 2 పట్నాన రాజారావు**






**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** యూత్ క్లబ్ బెజ్జిపురం స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఇండియా లిటరసీ ప్రాజెక్టు బెంగుళూరు వారి సహకారం తో స్కూల్ రెడీనెస్ అండ్ బాలవికాస్ ప్రోగ్రామ్ లో భాగంగా పొందూరు మండల కేంద్రంలో విద్యార్థుల లెర్నింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి 2 పట్నాన రాజారావు ముఖ్య అతిథిగా పాల్గొని లెర్నింగ్ సెంటర్ ను ప్రారంభించారు. విద్యార్థులలో కనీస అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపరచడం వారి యొక్క లక్ష్యాలను చేరుకోవడానికి కావలిసిన ప్రణాళికలకు , వెనుకబడిన విద్యార్థులను తోటి విద్యార్థులతో సమానం గా చదివించడానికి ఈ సెంటర్ ఎంతగానో దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లుగా విద్యా శాంతి , సి.హెచ్ రాజు ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డు ప్రధాన ఉపాద్యాయులు కోరుకొండ విజయ్ కుమార్ , బెజ్జిపురం యూత్ క్లబ్ కమ్యూనిటీ ఆర్గనైజర్ కాళ్ళ శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజనగరం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా హెచ్ సన్యాసిరావు



**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర** విజయనగరం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గా వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాలు మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం విద్యాసాగర్ సన్యాసిరావు (నానాజీ)కి నియామక పత్రాలు అందించారు ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ మండలంలోని నియోజకవర్గంలోని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు ఈ నియామకంపై శృంగవరపుకోట మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు

## నామకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మా




**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి కు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, సింగిల్ విండో అధ్యక్షులు స్వర్గీయ ప్రహ్లాద రెడ్డి ,మాజీ సింగల్ విండో అధ్యక్షురాలు విజయలక్ష్మి దంపతుల కుమార్తె లక్ష్మీ సౌందర్య, అల్లుడు సుదర్శన్ రెడ్డి ల కుమార్తె కు బుధవారం నామకరణం చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు స్థానిక వైసిపి నాయకులు మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి లు స్వాగతం పలికి ఆహ్వానించారు. అలాగే ఈ కార్యక్రమానికి వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి, చెన్నకేశవ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, వైసీపీ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు హాజరై నామకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 46 మందికి ఉచిత కుట్టు శిక్షణ సర్టిఫికేట్లు



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర** ఎస్.కోట కేంద్రం యొక్క వస్త్ర రంగంలో సామర్థ్య నిర్మాణ పథకం క్రింద ఎస్.కోటలో లిలి46 మంది కుట్టు శిక్షణ (కుట్టు మిషన్ ఆపరేటర్) పూర్తిచేసి సర్టిఫికేట్లు పొందారు. ఈరోజు కౌముద్ ఎగ్జామ్ శిక్షణ కేంద్రంలో జరిగిన వేడుకలో ఎం. మనీ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ శిక్షణ ద్వారా టెక్స్టైల్స్ రంగంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డి సూర్యారావు పాల్గొన్నారు

## విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం దాతృత్వం

**రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన అర్చకుడి కుటుంబానికి ఆర్థిక చేయూత**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** శ్రీ కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సభ్యులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మెదడుకు తీవ్ర గాయాల పాలై కదల లేని స్థితిలో ఉన్న జాడపేట (మల్కాం) గ్రామానికి చెందిన శివాలయ అర్చకుడు విభూది నీలకంఠం తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు రూ. 7100 , 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక చేయూతగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు అరసవిల్లి వెంకట రావు , సింహాద్రి చంటి , కాకినాడ శ్రీను , గిడిజాలరమేష్ తదితరులు పాల్గొన్నారు.


## మంచూరి సూర్యనారాయణ రెడ్డిని సన్మానించిన బిజెపి నాయకులు




**బద్వేల్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** నూతనంగా కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్గా ఎన్నికైనటువంటి మంచూరి సూర్యనారాయణ రెడ్డిని బద్వేల్ బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా టిడిపి సీనియర్ నాయకుడు అయినటువంటి మంచూరు సూర్యనారాయణ రెడ్డి కి డిసిసిబి చైర్మన్ పదవి రావడం మాకెంతో సంతోషంగా ఉందని బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ నాకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అటు పార్టీకి, ఇటు పదవికి మంచి పేరు తీసుకొస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ బిజి వేముల భాస్కర్ రెడ్డి, బిజెపి పట్టణ కమిటీ అధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, రూరల్ అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు తుడిమెళ్ళ వీరలక్ష్మి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ముఖం శ్రీనివాస్, అట్లూరు బిజెపి సీనియర్ కార్యకర్త ఆంజనేయులు, అట్లూరు బిజెపి సీనియర్ నాయకుడు ఉప్పత్తి రామకృష్ణారెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ సంజీవరెడ్డి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత సేవా కార్యక్రమాలను అందుపుచ్చుకోవాలి.

**వశిష్ట బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన జనసేనాని.**




**పోదూరు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి న్యూస్** గ్రామాల సమగ్ర అభివృద్ధికి నేటి యువత సేవా కార్యక్రమాలను అందిపుచ్చుకోవాలని పోదూరు గ్రామ సర్పంచి చెట్టిబత్తుల సువర్ణ రాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు అన్నారు. పోదూరులో బుధవారం వశిష్ట బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచి సువర్ణరాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రవిరాజు పాల్గొని మాట్లాడుతూ అనేక ఏళ్లుగా యువత వశిష్ట బ్లడ్ డోనర్స్ గ్రూపుగా ఏర్పడి అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. అనేకమంది పేదలకు అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడమే కాకుండా, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తుండడం ప్రశంసనీయమన్నారు. వీటితోపాటు నేత్రదాన శిబిరం, ప్రమాదాలకు గురైన బాధితులకు ఆర్థిక సాయం అందించడం,ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం విభజన సేవా కార్యక్రమాలతో నేటి యువతకు వశిష్ట బ్లడ్ డోనర్స్ ఆదర్శంగా నిలుస్తున్నారు అన్నారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు అందించి గ్రామ అభివృద్ధికి పేదలకు కొనియాడారు. ఈ సందర్భంగా వశిష్ట బ్లడ్ డోనర్స్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బి.గణపతి జనసేన మండల ఉపాధ్యక్షుడు వేణు, మీసాల కర్ణుడు, జనసేన నాయకులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శానిటేషన్ అమెనిటీస్ సెక్రటరీ లతో సమీక్షా సమావేశం నిర్వహించిన మునిసిపల్ కమీషనర్




**బద్వేల్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పురపాలక కార్యాలయం నందు శానిటేషన్ మరియు అమెనిటీస్ సెక్రటరీ లతో సమీక్షా సమావేశం నిర్వహించిన మునిసిపల్ కమీషనర్. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎక్కడ కూడా వాటర్, లైటింగ్ మరియు పారిశుధ్యం వంటి విషయాల లో ఎక్కడ కూడా గ్యాప్స్ లేకుండా చూడాలన్నారు. సెక్రెటరీ లు సచివాలయాల పరిధిలో తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నీరు వృధా చేయకుండా అవసరం మేరకు వాడుకోవాలన్నారు. అక్రమ కుళాయిలు అన్నీ కూడా రెగ్యులర్ చేయించాలన్నారు. ఈ సమీక్షా సమావేశానికి మునిసిపల్ కమీషనర్ తో పాటు అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్ హాజరయ్యారు.


## కోడి పందాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదు ఎస్సై.టి.రామకృష్ణ



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం,ఏప్రిల్30 ప్రజాజ్యోతి న్యూస్** కోడి పందాలు మరియు పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాళ్లపూడి మండలం సూరయ్య పేట గ్రామ శివారులో జగనన్న కాలనీ సమీపంలో ఉన్న పామాయిల్, జీడి మామిడి తోటలలో కోడి పందాలు నిర్వహిస్తున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేయడం జరిగిందని అన్నారు. ఈ దాడిలో పామాయిల్ తోటలో కోడి పందాలు నిర్వహిస్తున్న పందెం రాయుళ్ల ను అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు. పందెం రాయుళ్ల దగ్గర నుంచి రెండు కోడి పుంజులను పందాలకు ఉపయోగించే రెండు కత్తులను 3600 రూపాయల నగదును స్వాధీన పరుచుకుని ఎనిమిది మందిని బైండోవర్ చేసి తహసీల్దార్ ఎదుట హాజరు పరచడం జరిగిందని తెలిపారు. మరలా ఇలాంటి వాటికి పాల్పడి రెండోసారి పట్టుబడితే జ్యూడిషియల్ కస్టడీ కి తరలించడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు

# సమాచార హక్కు చట్టం బోర్డులోనే కనపడుతోంది అధికారులు నిర్లక్ష్యం

**ప్రజా జ్యోతి తుగ్గలి,** సామాన్యునికి వజ్రాయుధం లాంటి చట్టమైన సమాచార హక్కు చట్టానికి మండల అధికార యంత్రాంగం తూట్లు పొడుస్తోంది. ఇంత ప్రాధాన్యం కలిగిన సమాచార హక్కు చట్టం-2005ఈ బోర్డులలో సమాచార అధికారి పేరు ఫోన్ నెంబర్,సహాయ సమాచార అధికారి పేరు ఫోన్ నెంబర్, సమాచార అప్పిలేట్ అధికారి పేరు, ఫోన్ నెంబర్ ముద్రించి ఉండాలని చట్టం చెప్తుంది కానీ తుగ్గలి మండలం,ఉప్పర్లపల్లి గ్రామంలో ఉన్న సచివాలయ కార్యాలయం ముందు భాగంలోని గోడపై ఈ విధంగా కేవలం అరకొర సమాచారంతో దర్శనమిస్తోంది.ఈ నిబంధనను అధికారులు ఉల్లంఘిస్తున్నారు,అధికారులు మారినా బోర్డులో పేర్లు,ఫోన్ నెంబర్ లు మార్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వివరాలు సరిగా లేనందున ఎవరికీ సమాచారం ఇవ్వాలో ప్రజలు తికమక పడుతున్నారు. అధికారులు స్పందించి ప్రస్తుతం పనిచేస్తున్న అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లను బోర్డులపై రాయించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు. సమాచార హక్కు బోర్డు విషయమై ఈవోఆర్డీ వివరణ కోరగా ఈవోఆర్డీ శ్రీహరి స్పందించి బోర్డులో పూర్తి సమాచారాన్ని త్వరగా పూర్తి చేస్తామన్నారు.




# విలేకరులపై అక్రమ కేసులు తొలగించాలి

**నందిగామ ఏసిపి తిలక్ కువినతి పత్రం అందజేసిన జర్నలిస్ట్ సంఘాల నాయకులు**

**నందిగామ, ఏప్రిల్ 30 - ప్రజాజ్యోతి** వీరులపాడు మండలంలో ప్రజాశక్తి విలేఖరిగా పనిచేస్తున్న షేక్ లాల్ అహ్మద్ గౌస్ పై అక్రమంగా కేసు నమోదు చేయటం దుర్మార్గమైన చర్యని పలువురు విలేకరులు ఆరోపించారు.నందిగామ ఏసిపి తిలక్ ను బుధవారం నందిగామ నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్ట్ సంఘాల నాయకులు పలువురు జర్నలిస్టులు జరిగిన సంఘటనపై ఆయనకు వివరించారు.ఈ సందర్భంగా పలువురు విలేకరులు మాట్లాడుతూ ఈనెల 24 వ తారీఖున మహారాష్ట్ర నుంచి విజయవాడ వైపు ఉల్లిపాయలోడు వెళుతున్న క్రమంలో జుజ్జూరు గ్రామంలో ఆరోజు రాత్రి కొంతమంది యువకులు డ్రైవర్ పై విచక్షణ రహితంగా దాడి చేసి లారీని కూడా ధ్వంసం చేయడం జరిగింది. మరుసటి రోజు 25వ తారీఖున సదరు లారీ డ్రైవర్ భాష స్థానిక ప్రజాశక్తి విలేకర్ లాల్ అహ్మద్ గౌస్ కు వివరించాడు.జరిగిన విషయాన్ని భాషకు జరిగిన అన్యాయాన్ని వార్త రూపంలో పేపరులో ప్రచురించడం జరిగింది. దీన్ని సహించలేని యువకుడు నేరుగా ప్రజాశక్తి రిపోర్టర్ లాల్ అహ్మద్ గౌస్ కుఫోన్ చేసి నీ కుటుంబాన్ని నిన్ను అంతు చూస్తామని బెదిరించినట్టు వివరించారు. మరుసటి రోజు కంచికచర్ల లో పని ముగించుకుని 25 వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో జుజ్జూరు వెళుతున్న క్రమంలోగ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వారు కొంత మంది తన ద్విచక్ర వాహనాన్ని అడ్డగించి ఇష్టానుసారంగా తిట్టడమే కాకుండా అతని బెదిరించారు.దీంతో సదరు ప్రజాశక్తి రిపోర్టర్ జరిగిన విషయాన్ని నందిగామ రూరల్ సిఐ



చౌహాన్ వీరులపాడు ఎస్ఐ అనిల్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.సదరు ఇచ్చిన ఫిర్యాదు పై చర్యలు తీసుకోకుండా ఎవరైతే ఫోన్ చేసి బెదిరించాడో అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు ప్రజాశక్తి రిపోర్టర్ పై కేసు నమోదు చేయటం సరైన పద్ధతి కాదు అన్నారు.నందిగామ నియోజవర్గంలో ఎప్పుడూ లేని విధంగా వర్కింగ్ జర్నలిస్టులపై కేసులు నమోదు చేయించడం ఇటీవల కాలంలో ఎక్కువైందన్నారు.పేదల పక్షాన వార్తలు రాస్తే తప్పుడు కేసులతో బెదిరించాలని చూడటం మంచి పరిణామం కాదన్నారు.దీనిపై ఏసీపీ తిలక్ మాట్లాడుతూ ఈ ఘటనపై అన్ని రకాలుగా విచారించి సదరు రిపోర్టర్ కి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం జాతీయ అద్యక్షులు దర్మేంద్ర లాల్వాని, జాతీయ ఉపాద్యక్షులు పి.మీరా హుస్సేన్ ఖాన్, రాష్ట్రనాయకులు ఆకుల వెంకటనారాయణ, రవి శేఖర్,ఎం.శ్రీనివాసరావు,పఠాన్ సైధాఖాన్, శిఖా సురేష్, ఐలపోగు రవికుమార్, పత్తిపాటి వాసు, అమర ఉదయభాస్కర్, గోపిశెట్టి వరప్రసాద్, నాగుల్ మేరా,షాన్ భాష ,ఖుద్దు, కేసర వెంకటరత్నం, చంద్, బాబు, ముస్తఫా, అన్నవరపు చంద్రశేఖర్, పలువురు విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత: టిడిపి శ్రేణులు

**మంత్రి రామానాయుడు ఆదేశాలతో శరవేగంగా పనులు పూర్తి**

**జిన్నూరులో ఎంపీటీసీ నిధులు రూ.5 లక్షలతో రహదారి నిర్మాణం**

**పోడూరు, ఏప్రిల్ -30, ప్రజాజ్యోతి న్యూస్:** రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధికి రవాణా వ్యవస్థ అవసరమని, అందుకు రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిన్నూరు టిడిపి గ్రామ అధ్యక్షుడు భూపతిరాజు సత్యనారాయణరాజు అన్నారు. జిన్నూరులో బుధవారం నరసరాజు కాలనీలో ఎంపీటీసీ నిధులు రూ 5 లక్షలతో నిర్మించిన టిడిపి శ్రేణులు పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరాజు, యలకల శ్రీనివాసు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా పేరుందిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాలనలో పార్టీ అధికారంలో లేకున్నా అప్పటి ఎంపీలు కనుమూరి రఘురామకృష్ణం రాజు, కనకమెడల రవీంద్ర కుమార్ సహకారంతో నిధులను రూ.25 లక్షలు నరసరాజునగర్ లో రహదారి నిర్మాణానికి రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు కృషి చేయడం అభినందనీయమన్నారు. మంత్రి ఆదేశాల మేరకు రహదారి నిర్మాణం శరవేగంగా పూర్తి కావడం ప్రశంసనీయమన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర మంత్రి రామానాయుడు, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అందుకు గ్రామం తరపున మంత్రి రామానాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ దేవళ్ల ప్రసాద్, మాజీ ఎంపీపీ, టిడిపి గ్రామ ఇన్చార్జి దాసరి రత్నరాజు, మాజీ సర్పంచ్ పాలవలస తులసిరావు, టిడిపి నాయకులు ధనుంజయ్,మట్టపర్రు వేడంగి నీటి సంఘాల అధ్యక్షులు దేవళ్ల కోటి రామమోహన్, కుక్కల సత్యనారాయణ, టిడిపి తెలుగు యువత మండల ప్రెసిడెంట్ జడ్డు సూరి, టిడిపి గ్రామ కార్యదర్శి గిరికి గోపాలకృష్ణ (జీకే), నాయకులు గుబ్బల శ్రీరామ్, మాజీ ఉపసర్పంచి యలకల శ్రీనివాస్, శంకు సుబ్రహ్మణ్యం,కన్వీనర్లు చొప్పల శ్రీనివాస్,పాటి శ్రీను, గండేటి చంద్రశేఖర్, కుక్కల దుర్గాప్రసాద్, ఆచంట సాయి తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల రక్షణ భద్రత ప్రతి ఒక్కరి పైన ఉంది

**గుంతకల్లు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు రెవెన్యూ అధికారులు ప్రతినెల ఆఖరిన 30వ తేదీ నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సమావేశంను బుధవారం గుంతకల్లు మండలంలోని నెలగొండ గ్రామం నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుంతకల్లు తాహసిల్దార్ రమాదేవి గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబెర్ డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ పాల్గొని ప్రసంగిస్తూ పౌర హక్కుల రక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు ప్రతి పౌరునికి ఒక వరం అని పేర్కొన్నారు.గ్రామాల్లో అంటరానితనం కుల వివక్షత నెలకొన్నట్లయితే నిర్మూలించ డం అధికారులతో పాటు ప్రతి ఒక్క పౌరుని పైన ఎంతైనా ఉందని అన్నారు.గ్రామాల్లో చోటు చేసుకునే సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.అలాగే గ్రామంలో నెలకొన్న భూ సమస్యలు, మరియు రైతులు పొలాలకు వెళ్లేందుకు రాస్తాపై నెలకొన్న సమస్యలు రైతులు అధికారు ల దృష్టికి తీసుకురావడం జరిగింది.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు.అలాగే ఆహార భద్రత చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీఆర్వో చంద్ర,పంచాయతి సెక్రటరీ భీమాంజనేయులు, మహిళా పోలీస్ ప్రశాంతి,ఉప సర్పంచ్ గోవిందు,అడ్వకేట్ రమేష్,గ్రామ పెద్దలు రాజు, సుంకన్,కాశీం, ఆనంద్, పెద్ద సుంకన్న,శ్రీనివాసులు,రవి తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో ఆయుర్వేదం డిస్పెన్సరీలో అన్ని రకాల ఆయుర్వేదం మందులు అందుబాటులో ఉంటాయని

ప్రభుత్వ వైద్యాధికారి డా.జి.అమర్నాథ్..




**ప్రజా జ్యోతి తుగ్గలి,** తుగ్గలి మండల ప్రజలు ఆయుర్వేద వైద్య సేవాలను వినియోగించుకోవాలని తుగ్గలి ఆయుర్వేదం ప్రభుత్వ వైద్యాధికారి డా.జి.అమర్నాథ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులైన కీళ్లనొప్పులు,చర్మవ్యాధులు,గ్యాస్ట్రిక్ సమస్యలు,పైల్స్ మరియు ఫిస్టులా సమస్యలు,పిల్లల్లో ఎనీ మియా, ప్రసవించిన స్త్రీలలో పాలు పడకపోవడం సమస్యలకు తుగ్గలిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆయుర్వేదం డిస్పెన్సరీలో వైద్య సేవలు పొందాలని వైద్యాధికారి ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం 4 గంటల వరకు అందుబాటులో ఉంటారని,త్వరలో ఆయుర్వేదం డిస్పెన్సరీలో అన్ని రకాల ఆయుర్వేదం మందులు అందుబాటులో ఉంటాయని ప్రభుత్వ వైద్యాధికారి డా.జి.అమర్నాథ్ తెలిపారు.

## మహిళలను లైంగిక వేధింపులకు పాల్పడిన ఏవో రాంప్రసాద్ మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో ఉదాసీన వైఖరిని వ్యతిరేకించండి: బి సురేష్





**గుంతకల్లు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పరిపాలన అధికారి ఏవో రాంప్రసాద్ మహిళా సిబ్బంది పట్ల లైంగిక వేధింపులు, వికృత చేష్టలు, అవినీతి అక్రమాలపై 2024 డిసెంబర్ నుండి నేటి వరకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ , హాస్పిటల్స్ సిబ్బంది, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏవో రాంప్రసాద్ మీద చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పైన ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో మూడుసార్లు విచారణ కమిటీలు వచ్చి ఏవో పైన విచారణ చేపట్టి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చిన ఏవో పైన చర్యలు తీసుకోనందుకు మరల సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరి తాడేపల్లిలోని వైద్య విధాన పరిషత్ కమిషనర్ కార్యాలయం దగ్గర ధర్నా చేసి నిరసన తెలపడం జరిగినది.అయితే ప్రభుత్వం ఈనెల 25/4/2025 తేదీన వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ సిరి ఐఏఎస్ ఏవో రాంప్రసాద్ ను పాలకొల్లు హాస్పిటల్ ఏవోగా బదిలీ చేస్తున్నామని శాఖపరమైన క్రమశిక్షణ చర్యలను పెండింగ్ లో ఉంచుతున్నామని ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది . ఏవో రాంప్రసాద్ మీద ఈ విధంగా ఉత్తర్వులు ఇవ్వడం అంటే రాజకీయ ఒత్తుల మేరకే ఈ ఉత్తర్వులు ఇచ్చినారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏవో రాంప్రసాద్ పైన క్రమశిక్షణ చర్యలు చేపట్టడంలో పూర్తి వైఫల్యం చెందిన అవినీతి అక్రమాలకు మహిళల మీద లైంగిక వేధింపులకు పాల్పడే వారిని మరింత ప్రోత్సహించే విధంగా ఉన్నది. ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. ఈ ఉత్తర్వుల పైన ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏవో రాంప్రసాద్ మీద చర్యలు తీసుకునేంతవరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ పోరాడుతుందని గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్ తెలిపారు.

## అక్షయ తృతీయ సందర్భంగా లక్ష్మీనారాయణ స్వామి, మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**గుంతకల్లు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో అక్షయ తృతీయ సందర్భంగాశ్రీ లక్ష్మీనారాయణ స్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చన సేవలు లలితా పారాయణాలు చేయడం జరిగినది.అనంతరం అర్చకులు చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ ఈ అక్షయ తృతీయ నాడు లక్ష్మీదేవిని పూజించే వ్యక్తి దానధర్మాలు అన్నదానాలు వస్త్ర వస్తువు రూపేనా చేస్తే అక్షయమైన సంపదలు కలుగుతాయి ఓ నమ్మకం అనంతరం పరశురాముడు మాట్లాడు తూ ఈ మాసం వైశాఖంలో పరశురామ జయంతి అక్షయ తృతీయ శ్రీ లక్ష్మీ వరహా వరాహ నరసింహస్వామి దివ్య దర్శనం రామానుజల శంకరానంద చార్యులు అన్నమాచార్యుల హనుమాన్ జయంతి ప్రత్యేకంగా దేవస్థానంలో పూజలు ఉంటాయని భక్తుల పెద్ద సంఖ్యలో భక్తులు పాలు పంచుకోవాలని అలాగే ప్రతి పౌర్ణమికి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం హెూమాలు స్వామి అమ్మవార్ల కళ్యాణాల తోపాటు చదువు పెళ్లి సంతానం ఉద్యోగం ఆరోగ్య ఆర్థిక సమస్యలన్నీ కూడా స్వామి అమ్మవారి దర్శనిస్తే సంపూర్ణ విజయం కలుగు తుందని భక్తుల విశ్వాసం దేవస్థానంలో పేదవారికి తక్కువ నగదుతో పెళ్లిళ్లు కూడా జరపబడనని చేసుకోవాలని అనుకున్న వారు ఆలయ ఫోన్ కాంటాక్ట్ నెంబర్ 7995235239 720 734 9991అనంతరం నిత్య అన్న ప్రసాద వితరణలో ఉన్న ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.దేవస్థానంలో భజనలు తాడపత్రి మండలం ఎర్రగుంట్ల పల్లి సీతా రామాంజనేయ భజన బృందం దామోదర్ రెడ్డి నేతృత్వంలో రాత్రి 8 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు భజన కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో కిరణ్మయి,కమల,సరళ, గోవిందరాజులు,పద్మశ్రీ శ్రీనివాస్ చక్రవర్తి, కవిత, మహిళలు భక్తులు మహిళలు ఆలయ అన్నదాన ఆశ్రమం సేవకులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆధార్ ప్రత్యేక కేంద్రాలు



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం,ఏప్రిల్30 ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో 0 నుండి 6 సంవత్సరాల వయసున్న చిన్న పిల్లల ఆధార్ ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తాళ్లపూడి ఎంపీడీఓ. రమణ బుధవారం పేర్కొన్నారు. మే 5 నుంచి 8 వరకు పోచవరం అంగన్వాడి కేంద్రంలో, మే 12 నుంచి 15 వరకు గజ్జరం అంగన్వాడీ కేంద్రంలో ఆధార్ నమోదు జరుగుతుందని అన్నారు. తమ చిన్నారులకు నూతన ఆధార్ నమోదు చేయించుకోవచ్చని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పిడుగుపాటుకు బాలుడు మృతి

## దారపర్తి పంచాయతీలో విషాదం



**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర :** శృంగవరపుకోట మండలం, దారపర్తి పంచాయతీ పొర్లు గ్రామంలో ఒక బాలుడు పిడుగుపాటుకు గురయ్యాడు. ఘటనలో కె. కిరణ్ (వయసు 8 సంవత్సరాలు). అతను మూడవ తరగతి విద్యార్థి. నిన్న మధ్యాహ్నం గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల సమయంలో బయట ఆడుకుంటున్నాడు. అప్పుడు అకస్మాత్తుగా పిడుగు పడి, అతను కుప్పకూలాడు. ఘటన తర్వాత గ్రామస్థులు కిరణ్ కుమార్ను త్వరగా ఎస్. కోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే, వైద్యులు అతన్ని చనిపోయినట్లు ధృవీకరించారు. గ్రామస్థులు ఈ ఘటనపై దుఃఖం, వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల వల్ల ఇటువంటి అనాలోచిత ఘటనలు జరుగుతున్నాయని ప్రత్యేకంగా వర్షాకాలంలో పిల్లలు బయట ఆడుకోవడానికి జాగ్రత్త వహించాలని అధికారులు కోరుతున్నారు.

## ఘనంగా ఉపాధ్యాయునికి పదవీ విరమణ వీడ్కోలు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** మండలం తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా మెట్ట అనంత భట్లు సేవలు అందించారు. ఈయన పదవీ విరమణ సందర్భంగా పాఠశాల సిబ్బంది సర్వోన్నత సభా మందిరంలో బుధవారం నాడు ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే సతీమణి , పొందూరు మాజీ ఎంపీపీ కూన ప్రమీల , స్థానిక సర్పంచ్ తమ్మినైన మణెమ్మ , సువ్వారి గాంధీ ముఖ్య అతిధులుగా పాల్గొని పాఠశాల సిబ్బందితో కలిసి అనంత భట్లు , గోవిందమ్మ దంపతులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలలోనే ఉపాధ్యాయునిగా సేవలు అందించి పదవీవిరమణ చెందడం తన అదృష్టం అని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్దే తన లక్ష్యంగా చేసుకొని పాఠశాల అభివృద్ధిలో సహాయసహకారాలు అందించిన మహోన్నతవ్యక్తి అని సభాధ్యక్షులు బల్ల కంటయ్య తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ,ఎస్.ఎం.సి చైర్మన్ అమ్మాజీ,సర్పంచ్ ప్రతినిధి, జ్యుడిషియల్ డిపార్ట్మెంట్ టి.వి జగన్నాధ రావు ,ఎం.ఈ. ఓ,లకినాన హేమానాచార్యులు , గోరింట సర్పంచ్ ప్రతినిధి వాసుదేవరావు, తమ్మినైన లక్ష్మణ రావు, డి.ఈ పైడి యోగేశ్వర రావు,పాఠశాల సిబ్బంది, బంధువులు,పూర్వ విద్యార్థులు, శిష్య బృందం,స్నేహితులు పాల్గొని సన్మాన గ్రహీతను సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## బాపట్ల జిల్లా పౌర సంబంధాల శాఖ...

అసిస్టెంట్ డైరెక్టర్ గ టి మోహన్ రాజ్...



**బాపట్ల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )** జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా టి.మోహన్ రాజు పదవి బాధ్యతలు చేపట్టారు. టీ.మోహన్ రాజు బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుండి డివిజనల్ పౌర సంబంధాల అధికారి గా పనిచేస్తూ రెండు సంవత్సరాలు బాపట్ల జిల్లాలో పనిచేశారు. అనంతరం 2024 సంవత్సరం జనవరిలో జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పై నెల్లూరు జిల్లాకు వెళ్లారు. నవంబర్లో డిప్యూటేషన్ పై జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాపట్ల జిల్లాకు ప్రభుత్వం నియమించడం జరిగింది. తిరిగి బాపట్ల జిల్లా సమాచారశాఖకు పూర్తి ఆదనపు భాధ్యతల పై అసిస్టెంట్ డైరెక్టర్ గా ప్రభుత్వనియ మించడంజరిగింది. జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయంలో బుధవారం సాయంత్రం పదవీ బాధ్యతలను ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ డైరెక్టర్ కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ సహాయకులు పద్మావతి, జూనియర్ సహాయకులు రవి , సుభాని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఏఎస్ఐకి ఘన సన్మానం




**బాపట్ల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ కొనియాడారు. ఏప్రిల్ 30 న బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో పదవి విరమణ పొందిన ఏఎస్ఐ 2729 దాసరి సుబ్రహ్మణ్యంను పూలమాల వేసి దుశ్యాలువాతో అడిషనల్ ఎస్పీ ఘనంగా సన్మానించారు. ఆయన 1990 సంవత్సరంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్ గా నియమితులయ్యారు. 2005లో ఏఆర్ విభాగం నుండి సివిల్ కు కన్వర్షన్ అయినారు. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ వరకు పదోన్నతులు పొంది ప్రస్తుతం బాపట్ల స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వహిస్తున్నారు. 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు చేసిన సేవలకు గాను ప్రభుత్వము నుండి మొత్తం 120 రివార్డులు, సేవ పథకం అందుకున్నాడు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో ఏఎస్ఐ 2729 దాసరి సుబ్రహ్మణ్యం అతడి సతీమణి లను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖలో 34 సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించి ఏఎస్ఐ స్థాయిలో పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ తరువాత శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని సూచించారు. ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి విజయ సారథి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నుండి ప్రధానమంత్రి పర్యటనకు వెళ్లే

# ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు...

**బాపట్ల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మే 2తారీఖున రానున్న సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా తెనాలి శిల్పులు ఆటో మొబైల్ స్క్రాప్తో తయారుచేసిన మోడీ విగ్రహం సహా వివిధ శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలబడనున్నాయి ఈ సభకు బాపట్ల జిల్లా నుండి వచ్చే ప్రజలకు ఎండలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రవాణా ఆహారం మంచినీరు ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు ఈ సమావేశం లో బాపట్ల జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మరియు కూటమి నేతలు పాల్గొన్నారు అనంతరం ముఖ్యనేతలతో సమావేశమై ప్రజలు తిరుగు ప్రయాణం లో కూడా ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పార్టీ నాయకులంతా సమన్వయంతో పని చేయాలని ఈ సమావేశంలో మాట్లాడారు



## నిట్టూరు గ్రామస్తులు

# కలిసికట్టుగా, స్వేచ్ఛగా జీవించాలి





- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అసిస్టెంట్ కలెక్టర్, తదితరులు

**అనంతపురం, ఏప్రిల్ 30 :** నిట్టూరు గ్రామస్తులు కలిసికట్టుగా, స్వేచ్ఛగా, శాంతియుతంగా జీవించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. బుధవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, తదితరులు పర్యటించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల జిల్లాలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని అక్కడ పౌరహక్కుల దినోత్సవం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల అధికారులు, పోలీసు వారు పాల్గొంటారన్నారు. గ్రామంలో పరిస్థితులు ఎలా ఉన్నాయి అనేది నేరుగా మాట్లాడుకోవాల్సిన అంశమని, రాజ్యాంగం చెప్పినటువంటిది గ్రామగ్రామాన, వార్డుల్లో అదే జరుగుతోందా, అలా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పోలీస్ స్టేషన్ వారిగా వివరాలు సేకరించాలని సోషల్ వెల్ఫేర్ డిడి ని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ వారిగా, మండల వారీగా కేసుల వివరాలు సేకరించి ఏ మండలంలో ఎక్కువ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయో ఆ మండలానికి తాను, జిల్లా ఎస్పీ వెళ్లడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక గ్రామానికి వెళ్లి ఎందువల్ల అక్కడ గొడవలు జరుగుతున్నాయనేది మాట్లాడుకుందామని, గ్రామంలో రచ్చబండపై తాము కూర్చుంటామని, అధికారికంగా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే తాము చేస్తామని, లేదా పెద్దవాళ్లు మాట్లాడుకోగలిగి సమస్యలు పరిష్కరించుకుంటారా అంటే అది చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా సీరియస్ గా తీసుకుందన్నారు. ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటిక ఉండాలన్నారు. గ్రామంలో వివిధ కులాల నమ్మకాలను గౌరవిస్తూ స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించడం చేయాలని ఆర్డీఓకు సూచించారు. చనిపోయిన వారికి స్మశాన వాటిక లేకపోవడం బాధాకరమని, అలాంటిది జిల్లాలో ఎక్కడ ఉండకూడదని, ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇందుకోసం పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. గ్రామంలో ఎస్సిలు, ఎస్టీ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు.

– అనంతరం జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ తదితరులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని పుష్పలత S/O బాలరాజు ఇంటికి వెళ్లి గ్రామంలో ఎన్ని ఏళ్ల నుంచి ఉంటున్నారు, అందరూ కలిసిమెలిసి ఉంటున్నారా,



సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలని సూచించారు. వారింట్లో మంచినీరు తాగారు. తదనంతరం గ్రామంలోని వీధుల్లో తిరిగారు. గ్రామంలో మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా సిసి డ్రైన్ నిర్మించాలని ఎంపీడీవోను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విలేజ్ ప్లాన్ చూసి ఎవరెవరు రోడ్డును ఆక్రమించుకున్నారు చూసుకుని సర్వే చేసి తొలగించాలని, ఇందుకు అందరూ సహకరించాలన్నారు. ఆ తర్వాత గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సేవాసంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు, అంగన్వాడి పిల్లలకు కుర్చీలు పంపిణీ




**తూర్పుగోదావరి జిల్లా ఏప్రియల్ 30:** కర్రి కుమారి జ్ఞాపకార్థం వారి భర్త శ్రీనివాసరెడ్డి కుమారులు అరవింద్ రెడ్డి, లత,శ్రీకాంత్ రెడ్డి సహకారంతో రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి శేషగిరిరావు పేట అంగన్వాడి లో ఉన్న చిన్న పిల్లలకు సౌకర్యార్థం 12 కుర్చీలు ఇవ్వడం జరిగింది. శ్రీ తెతలి రామిరెడ్డి మంగయమ్మ మహిళా వృద్ధాశ్రమంలో వృద్దల సౌకర్యార్థం 25 కేజీలా బియ్యం, రస్క్, బిస్కెట్స్, నిత్యవసర సరుకులు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి, చేవలి శ్రీనివాస్, మరియు అంగన్వాడి సూపర్వైజర్ పడాల సంతోషి , సిబ్బంది, పి. కుమారి, తదితరులు పలుగున్నారు

## అనపర్తి మండల ప్రజా పరిషత్

## సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి




**తూర్పుగోదావరి జిల్లా ఏప్రియల్ 30:** అనపర్తి మండలం అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్ని, అధికారులతో మండలంలోని పలు సమస్యలపై చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సమావేశంలో అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి

**హైదరాబాద్ :** న్యూఢిల్లీ కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయకు మరోమారు విజ&ఝప్తి చేశారు. దీంతో.పాటు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అట్లాగే శాతవాహన వర్శిటీలో, ఖేలో ఇండియా' కింద మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ&ఝప్తి చేశారు. న్యూఢిల్లీలో మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్ పై మూడు అంశాలకు సంబంధించి చర్చించారు. కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై గతంలోనే కేంద్ర కార్మిక మంత్రిని బండి సంజయ్ కలిసిన విషయం తెలిసిందే. ఈరోజు మరోసారి ఈ అంశంపై చర్చించారు. కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం మెడికల్ హబ్ గా మారిందన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి అత్యధిక మంది ప్రజలు వైద్యం కోసం కరీంనగర్ కు విచ్చేస్తున్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలో బీడీ కార్మికులు, నేత కార్మికులుసహా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య అధికంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో



ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడంవల్ల తమ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. ప్రస్తుతం ఈ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది కార్మికులు వైద్య చికిత్సకు నోచుకోకుండా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. నిత్యం అంబేద్కర్ స్టేడియంకు వేలాది మంది వస్తుంటారని, వారి సౌకర్యార్థం సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని విజ&ఝప్తి చేశారు. ఖేలో ఇండియా పథకం కింద కరీంనగర్ లోని శాతవాహన వర్శిటీలో రూ.16 కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ హాల్ ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపారని చెప్పారు. దీనిపై స్పందించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎస్ఏఐ, అధికారులు ఇటీవల శాతవాహన వర్శిటీని సందర్శించి మల్టీపర్పస్ హాలు ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై నివేదికను రూపొందించి కేంద్రానికి పంపిన విషయాన్ని కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. బండి సంజయ్ విజ&ఝప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయ కరీంనగర్ లో ఈఎస్ఐ ఏర్పాటు ప్రతిపాదనలను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపామని, ఆమోదం లభించిన వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు, శాతవాహన వర్శిటీలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు అంశాలను త్వరితగతిన పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయ ఆదేశించారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

**సిద్దిపేట :** సిద్దిపేట్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు. పోచమల్ల శంకర, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్సై గజ్వేల్ 2 ఎస్ఐ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. మహమ్మద్ ఇస్మాయిల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్సై గౌరారం 2 ఎస్ఐ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 38 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. నర్రా విజయ్ కుమార్, ఏఎస్ఐ పోలీస్ స్టేషన్ మద్దూర్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి వరంగల్ సిద్దిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 34 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఆదేశానుసారం ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ. పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని,



పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాను అడిషనల్ డీసీపీ అడిగి తెలుసుకున్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్, ఏఎస్ఐ పద్మారావు, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు ఇవ్వకుంటే కాళేశ్వరం నుండి పాదయాత్ర

**మంథని :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో కాళేశ్వరం నుండి 100 డబ్బులతో హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తామని మంథని నియోజకవర్గ దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి డివిజన్ అధ్యక్షుడు ఊట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంథని నియోజకవర్గ కోఆర్డినేటర్ గద్దెల శంకర్ తో కలిసి ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో రెండవ విడత దళిత బంధు 1100 మందికి మంజూరు చేసి కలెక్టర్ ఎంపిక చేశారన్నారు. ఎంపికైన దళితులకు గత ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసి కలెక్టర్ అకౌంట్లో జమ చేశారని వీటిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ద్వారా హుజురాబాద్ మిగతా జిల్లాల్లో రెండో విడత కింద ఫేజింగ్లో ఉన్న అమౌంట్ ను లబ్ధిదారులకు జమ చేయాలని జీవో జారీ చేసినప్పటికీ మంథని నియోజకవర్గంలో దళితులకు దళిత బంధు నిధులు విడుదల చేయడం లేదని వారు ఆరోపించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం సమర్పించామని పార్టీలకతీతంగా దళితులను లక్షాధికారులను చేసేందుకు దళిత బంధు నిధులు విడుదల చేయాలని వారు కోరారు. రెండో విడత లబ్ధిదారులుగా సెలెక్ట్ అయినా లబ్ధిదారులకు స్థానిక సంస్థల ఎన్నికలలోపు నిధులు విడుదల




చేయాలని ఈ ప్రక్రియలు వేగవంతం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండో విడత లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఈడి అకౌంట్లో ఉన్న డబ్బులను మా అకౌంట్లో వెంటనే వేయాలని ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారుల పక్షాణ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేని పక్షంలో కాళేశ్వరం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి ఉపాధ్యక్షులు ఆర్ల స్వామి, డివిజన్ నాయకులు పోయిల తిరుపతి, డివిజన్ నాయకులు గడ్డం లక్ష్మీనారాయణ, జూల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవ్వరిని గుర్తు పట్టని శ్రీ తేజ

**హైదరాబాద్ :** సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. పుష్ప 2 సినిమా ప్రిమియర్ షో టైంలో హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో ఫ్యామిలీ సినిమా చూడటానికి వెళ్లిన శ్రీతేజ్ ఫ్యామిలీ ఇరుక్కుంది. అక్కడ జరిగిన తొక్కిసలాటలో తల్లి చనిపోయింది. తీవ్ర గాయాలు పాలైన శ్రీతేజ్ అప్పటి నుంచి చికిత్స పొందుతు న్నాడు. తాజాగా డిశ్చార్జ్ అయ్యాడు. పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్ షోలు వేశారు. దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన భాస్కర్, తన భార్య రేవతి, కుమారుడు శ్రీతేజ్ సంధ్య థియేటర్‌కు వెళ్లారు. భారీగా జనం రావడం, అదే టైంలో పుష్ప 2 హీరో అల్లు అర్జున్ ఫ్యామిలీతో కలిసి అదే థియేటర్‌కు వచ్చాడు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగింది. థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో భాస్కర్ భార్య రేవతి, కుమారుడు శ్రీతే చిక్కుకున్నారు. ఈ దుర్ఘటనలో రేవతి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా... కొనఊపిరితో ఉన్న శ్రీతేజ్‌ను ఆసుపత్రిలో చేర్పించారు. తీవ్ర గాయాలు పాలైన శ్రీతేజ్‌ను సికింద్రాబాద్ కిమ్స్‌లో చికిత్స అందించారు. అప్పటి నుంచి వైద్యుల పర్యవేక్షణలో ఉన్న శ్రీతేజ్ చావు అంచు నుంచి సురక్షితంగా బయటపడ్డాడు. ఇప్పుడు ఆరోగ్యం నిలకడగా ఉండటంతో బాలుడిని వైద్యులు డిశ్చార్జ్ చేశారు. శ్రీతేజ్‌ను ఇంకా కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. అందుకే ఆసుపత్రి నుంచి రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించారు. అక్కడ పదిహేను రోజులు చికిత్స అందిస్తారు. అంటే ఫిజియోథెరపీ చేస్తారు. అనంతరం ఇంటికి పంపిస్తారు.తేజ్ కిమ్స్ లో మొత్తం 4 నెలల 25 రోజులు చికిత్స పొందాడు. దాదాపు 15 రోజుల క్రితం ఇంటెన్సివ్ కేర్ యూనిట్ నుండి తేజ్ ను జనరల్ వార్డుకు తరలించారు. శ్రీతేజ్ పరిస్థితి ఇప్పుడు స్థిరంగా ఉందని, ఇన్ ఫెక్షన్లు లేవని వైద్యులు నిర్ధారించారు. అయితే, ఫిజియోథెరపీ, పునరావాస కేంద్రంలో నిరంతర సంరక్షణను సూచించారు. దాదాపు 15 రోజుల పాటు ఫిజియోథెరపీ పొందిన తర్వాత ఇంటికి తీసుకెళ్లచని పేర్కొన్నారు.శ్రీతేజ్ ప్రస్తుత పరిస్థితి పై ఆయన తండ్రి భాస్కర్ మాట్లాడారు. "తేజ్ కళ్ళు తెరిచాడు. మేము అతనికి ఫీడింగ్ ట్యూబ్ ద్వారా ద్రవ పోషకాహారం అందిస్తున్నాము. అయితే, అతని మెదడు ఇంకా పూర్తిగా కోలుకోలేదు. అతను మనలో ఎవరినీ గుర్తించలేకపో తున్నాడు. ఎక్కువ కాలం ఆసుపత్రిలో ఉండటంతో ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుందని, పునరావాసం కోలుకోవడానికి సహాయపడుతుందని వైద్యులు సూచించారు. శ్రీతేజ్‌కు జీవితాంతం సంరక్షణ అవసరం" అని భాస్కర్ చెప్పారు.. అయితే తన బిడ్డ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడని కానీ తమను ఇంకా గుర్తు పట్టడం లేదని అంటున్నారు. తన చెల్లి ఆసుపత్రికి వచ్చి మాట్లాడుతున్నా శ్రీతేజ్ స్పందించడం లేదని వాపోయారు. ఇంకా ఆసుపత్రిలో ఉంటే కొన్ని ఇన్ఫెక్షన్‌లు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెప్పారని తెలిపారు. ఫుడ్ తీసుకుంటున్నాడని అందుకే కంగారు పడాల్సిన పని లేదని వైద్యులు చెప్పినట్టు తెలిపారు.

## కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



**కరీంనగర్ :** సమ్మర్ క్యాంపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ళలో చదివే విద్యార్థులు వేసవి సెలవుల్లో విభిన్న రంగాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. నాలుగు వారాలపాటు జరిగే శిక్షణలో 50 మంది విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్, ఫోటోషాప్ స్కిల్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 25 మందికి సాయం త్రం 25 మంది విద్యార్థులకు థియరీతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని విజయవంతంగా శిక్షణ పూర్తి చేయాలని అన్నారు. నేటి రోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఉద్యోగానికి తప్పనిసరి అని, కంప్యూటర్ శిక్షణ భవిష్యత్తులో రాణించేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఫోటోషాప్ సృజనాత్మక నైపుణ్యమని, డిజైనింగ్ విజువల్ కమ్యూనికేషన్ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ ఒక పేజీ చేతి వ్రాత ప్రాక్టీస్ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నెహ్రూ యువకుల కోఆర్డినేటర్, ప్రాంతీయ శిక్షణ కేంద్ర మేనేజర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కేజీబీవీ కోఆర్డినేటర్ కృపారాణి, సంతోష్ పాల్గొన్నారు.

## న్యాయం కోసం పోరాడిన మహనీయుడు విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడ



**సిద్దిపేట :** పొన్నాల వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వగురువు బసవేశ్వర 892 వ జయంతి వేడుకలలో డిఆర్ఓ, వీరశైవ, లింగాయత్ సంఘాలతో కలిసి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా బసవేశ్వరుని చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన గావించి అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆయన కాలంలోనే కుల, మత, వర్గ, వర్ణ వివక్షత లేకుండా సమ సమాజం కోరకు సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు బసవేశ్వరుడని కొనియాడారు. బసవేశ్వర జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, వీరశైవ లింగాయత్ సమాజాన్ని స్థాపించిన మహత్మ బసవేశ్వరుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ నాగరా జమ్మ, లింగాయత్ సంఘాల జిల్లా అధ్యక్షులు, పట్టణ గౌరవాధ్యక్షులు, పట్టణాద్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

**జగిత్యాల :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హెచ్చరించారు.బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం అవగాహన వాల్ పోస్టర్లను,కరపత్రాలను ,స్టికర్లను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలు చట్టంలో ఉందన్నారు.చట్టం లోని ముఖ్య అంశాలను వాల్ పోస్టర్లు,కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం కార్యవర్గాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,,కోశాధికారి ఎన్ లక్ష్మీ నారాయణ, అసోసి యేట్ అధ్యక్షుడు రాజేశ్వర్,గౌరవ సలహాదారు గుంటుక సాంబమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, డిండిగాల విఠల్,తదితరులు పాల్గొన్నారు.

## కన్నవారిని విస్మరిస్తే కఠిన చర్యలు

### మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్

**మెట్ పల్లి :** వయో వృద్ధులైన కన్నవారిని విస్మరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ హెచ్చరించారు.బుధవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన గోడ పోస్టర్లను,కరపత్రాలను ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణకు సీనియర్ సిటీజేన్స్ యాక్టు-2007 రూల్స్ 2011 లోని అంశాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ గోడ పోస్టర్లను,కరపత్రాలను రూపొందించిన జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు అందిస్తున్న సేవలను అభినందించారు. మెట్ పల్లి డివిజన్, మండలాల్లోఅన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో,గ్రామ పంచాయతీల్లో చట్టానికి సంబంధించిన పోస్టర్లు అంటించడం,కరపత్రాలు పంచడం ,ఫ్లెక్సీలతో అందరికీ అవగాహన కలుగుతుందన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు సూచనలతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టాస్కా ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను ఆర్డీవో కు వివరించారు. మెట్ పల్లి డివిజన్ లో వృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తున్న ఆర్డీవో కు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,కోశాధికారి వెల్మల ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు మద్దెలపల్లి స్వామి,టీ ఎన్జీఓ జిల్లా సహాయ అధ్యక్షుడు ఎం.డి.మహమూద్, మెట్ పల్లి డివిజన్లోని మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# పిల్లలకు టీ ఇస్తున్నారా

కొన్ని ఇళ్లల్లో పెద్దవారితో పాటు పిల్లలకు కూడా టీ తాగే అలవాటు ఉంటుంది. ముఖ్యంగా 12 ఏళ్లలోపు పిల్లలకు టీ తాగే అలవాటు ఉంటే అది వారి శారీరక నిర్మాణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు అంటున్నారు. పిల్లలకు ఈ అలవాటు ఉంటే ఎలాంటి సమస్యలు వస్తాయి. భారతదేశంలో టీ అత్యంత ప్రజాదరణ పొందిన డ్రింక్. ఇది రోజువారీ జీవనంలో ఒక భాగం. ఉదయం ఒక కప్పు టీతో ప్రారంభించడం చాలా మంది అలవాటుగా మారింది. అయితే, పిల్లలకు టీ ఇవ్వడం సురక్షితమేనా అనే ప్రశ్న తల్లిదండ్రులను తరచూ ఆలోచనలో పడేస్తుంది. టీలోని కెఫీన్, టానిన్స్, చక్కెర వంటి భాగాలు పిల్లల ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయి? పిల్లలకు టీ ఇచ్చే తల్లిదండ్రులు తెలుసుకోవలసిన ముఖ్యమైన సమాచారాన్ని, నిపుణుల సలహాలతో సహా వివరంగా తెలుసుకుందాం.. టీలో కెఫీన్, టానిన్స్, ఇతర సమ్మేళనాలు ఉంటాయి, ఇవి పెద్దలకు లాభదాయకంగా ఉన్నప్పటికీ, పిల్లలకు హానికరంగా ఉండవచ్చు. ఒక సాధారణ కప్పు టీ (240 మి.లీ.)లో 15–70 మి.గ్రా. కెఫీన్ ఉంటుంది, ఇది పిల్లల నాడీ వ్యవస్థను ప్రభావితం చేసి నిద్రలేమి, ఆందోళన, లేదా హృదయ స్పందన రేటు పెరగడం వంటి సమస్యలను కలిగిస్తుంది. అదేవిధంగా, టీలోని టానిన్స్ శరీరంలో ఐరన్ శోషణను తగ్గిస్తాయి, ఇది రక్తహీనతకు దారితీస్తుంది. చాలా మంది టీలో చక్కెర లేదా తేనె జోడిస్తారు, ఇది పిల్లలలో ఊబకాయం, దంత సమస్యలు, మరియు టైప్–2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. టీ తాగడం వల్ల పిల్లలలో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కెఫీన్ వల్ల నిద్ర భంగం ఏర్పడవచ్చు, ఇది పిల్లల ఏకాగ్రత, అభ్యాస సామర్థ్యం, మరియు మొత్తం అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది. టానిన్స్ ఐరన్ శోషణను అడ్డుకోవడం వల్ల పోషకాహార లోపం సంభవించవచ్చు, ఇది పిల్లల పెరుగుదలకు ఆటంకం కలిగిస్తుంది. అధిక చక్కెర వినియోగం బరువు పెరగడానికి, దంత క్షయానికి దారితీస్తుంది. అంతేకాకుండా, టీ ఆమ్ల స్వభావం కొంతమంది పిల్లలలో జీర్ణ సమస్యలు లేదా కడుపు నొప్పిని కలిగించవచ్చు. నిపుణులు పిల్లలకు టీ ఇవ్వడం గురించి స్పష్టమైన మార్గదర్శకాలను అందిస్తున్నారు. 12 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు టీ ఇవ్వకపోవడం మంచిది. ఎందుకంటే ఈ వయస్సులో కెఫీన్ సున్నితమైన శరీరాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ప్రకారం, 12–18 సంవత్సరాల పిల్లలు రోజుకు 100 మి.గ్రా. కంటే తక్కువ కెఫీన్ తీసుకోవాలి. కానీ ఒక కప్పు టీ ఈ పరిమితిని సులభంగా దాటవచ్చు. టీ ఇవ్వాలనుకుంటే, రోజుకు ఒక చిన్న కప్పు (100–150 మి.లీ.) మాత్రమే, అది కూడా తక్కువ చక్కెరతో లేదా చక్కెర లేకుండా ఇవ్వాలి. సాయంత్రం లేదా రాత్రి సమయంలో తాగకుండా చూసుకోవాలి. ఇది వారి నిద్రను డిస్టర్బ్ చేస్తుంది.

పిల్లలకు టీ బదులు ఆరోగ్యకరమైన సురక్షితమైన పానీయాలను అందించడం మంచిది. కెఫీన్ లేని హెర్బల్ టీలు, అంటే చమోమైల్, పిప్పరమింట్, లేదా రూయిబోస్ టీలు, జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు సురక్షితమైన ఎంపికలు. తాజా పండ్ల రసాలు లేదా చక్కెర రహిత స్మూతీలు పోషకాలను అందిస్తాయి, ఇవి పిల్లల పెరుగుదలకు ఉపయోగపడతాయి. పాలు లేదా బాదం పాలు కాల్షియం విటమిన్ డి వంటి అవసరమైన పోషకాలను అందిస్తాయి. అన్నింటికంటే, సాదా నీరు లేదా నిమ్మ, కీర ముక్కలు వేసి ఇచ్చే నీరు హైడ్రేషన్‌కు మంచిది. పిల్లలకు టీ ఇవ్వాలని నిర్ణయించుకుంటే, కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. టీని ఎక్కువ నీటితో తయారు చేయాలి, దీనివల్ల కెఫీన్ టానిన్స్ స్థాయిలు తగ్గుతాయి. చక్కెర లేదా తేనెను పూర్తిగా నివారించడం లేదా చాలా తక్కువగా ఉపయోగించడం మంచిది. టీని భోజన సమయంలో ఇవ్వడం మానుకోవాలి, ఎందుకంటే ఇది ఐరన్ శోషణను తగ్గిస్తుంది. భోజనానికి ఒక గంట ముందు లేదా తర్వాత ఇవ్వడం ఉత్తమం. టీ తాగిన తర్వాత పిల్లలలో ఆందోళన, నిద్రలేమి, లేదా కడుపు సమస్యలు కనిపిస్తే, వెంటనే దానిని ఆపివేసి వైద్యుడిని సంప్రదించాలి.

# ఈ అలవాట్లతో దెబ్బకు ఊబకాయం హాంఫట్..




ఈ రోజుల్లో చాలా మంది బరువు పెరగడం గురించి ఆందోళన చెందుతున్నారు.. కానీ ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వారు ఆశించిన ఫలితాలను పొందలేకపోతున్నారు. బరువు తగ్గడం అనేది చిన్నపిల్లల ఆట లాంటిది కాదు.. దీనికి కఠినమైన ఆహారం.. భారీ వ్యాయామం అవసరం.. కానీ చాలా ప్రయత్నాలు చేసిన తర్వాత కూడా, మీరు పొట్ట, నడుము కొవ్వును తగ్గించలేకపోతే, మీరు ఖచ్చితంగా ఎక్కడో ఏదో తప్పు చేస్తున్నారని అర్థం చేసుకోండి. ఉరుకులు పరుగుల జీవితం.. పనిఒత్తిడి.. పేలవమైన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం.. ఇవన్నీ శరీరాన్ని సమస్యల వలయంలో చిక్కుకునేలా చేస్తున్నాయి.. ముఖ్యంగా.. ఊబకాయం సమస్య చాలా మందిని వెంటాడుతోంది.. అయితే.. అన్ని సమస్యలకు ఊబకాయం (అధికంగా బరువు పెరగడం) కారణమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు.. బరువు తగ్గడం చాలా ముఖ్యమంటున్నారు వైద్య నిపుణులు.. అయితే.. బరువు పెరగడం అనేది కొత్త సమస్య కాదు.. కానీ కరోనా వైరస్ మహమ్మారి.. ఇంటి నుండి పని చేయడం.. శారీరక శ్రమ తగ్గడం, వీధుల్లో దొరికే ఆహారం తినడం.. పని ఒత్తిడి పలు కారణాల వల్ల ఈ సమస్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఉద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఊబకాయానికి గురవుతున్నారు. ఈ రోజుల్లో చాలా మంది బరువు పెరగడం గురించి ఆందోళన చెందుతున్నారు.. కానీ ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వారు ఆశించిన ఫలితాలను పొందలేకపోతున్నారు. బరువు తగ్గడం అనేది చిన్నపిల్లల ఆట లాంటిది కాదు.. దీనికి కఠినమైన ఆహారం.. భారీ వ్యాయామం అవసరం.. కానీ చాలా ప్రయత్నాలు చేసిన తర్వాత కూడా, మీరు పొట్ట, నడుము కొవ్వును తగ్గించలేకపోతే, మీరు ఖచ్చితంగా ఎక్కడో ఏదో తప్పు చేస్తున్నారని అర్థం చేసుకోండి. భారీగా పెరిగిన బరువు, బెల్లీ ఫ్యాట్ ను తగ్గించేందుకు కొన్ని అలవాట్లను అలవర్చుకోవాలి. బరువు తగ్గడానికి డైటింగ్ ఒక్కటే సరిపోదు, సమతుల్య ఆహారం పాటించడం ముఖ్యం.మీ ఆహారంలో ప్రోటీన్ అధికంగా ఉండే వాటిని చేర్చుకోండి.భారతదేశంలో నూనె పదార్థాలు తినే ధోరణి ఎక్కువగా ఉంది.. కానీ ఈ అలవాటును నియంత్రించుకోవడం చాలా ముఖ్యం.నూనె పదార్థాలకు బదులుగా ఉడికించి, కాల్చిన ఆహారాన్ని తినండి.మద్యం మీ ఆరోగ్యానికి హానికరం, దానికి ఎప్పటికీ దూరంగా ఉండండి.కూల్ డ్రింక్స్ తాగడం, ఐస్ క్రీం తినడం అనే అలవాటును మానేయండి.చక్కెర లేదా తీపి పదార్థాలు ఊబకాయాన్ని పెంచుతాయి.. వాటికి దూరంగా ఉండండి.

# ప్రాణాయామాలు శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి!



వేసవిలో ఆరోగ్యంగా ఉండేందుకు తినే ఆహారంతో పాటు శారీరక శ్రమ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ముఖ్యంగా శరీరం చల్లగా ఉండేందుకు కొన్ని ప్రాణాయామాలు మంచి సహాయకారి. ఈ సీజన్‌లో ప్రతి రోజూ ఉదయం 10 నుంచి 15 నిమిషాలు మూడు రకాల ప్రాణాయామం చేయడం వల్ల శరీరానికి చల్లదనం లభిస్తుంది. అంతేకాదు అనేక విధాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెప్పారు. ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ వాతావరణంలోని వేడి, తేమ పెరుగుతాయి. దీంతో ఈ సమయంలో డీహైడ్రేషన్ సమస్యతో ఇబ్బంది పడడం సర్వ సాధారణం. అందుకనే వేసవి కాలంలో తినే ఆహారంతో పాటు సహజమైన పానీయాలు తీసుకోవడం మంచిది. ఇది శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. అదేవిధంగా కొన్ని యోగా ఆసనాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. శక్తిని కాపాడుతాయి. యోగా మిమ్మల్ని శారీరకంగా దృఢంగా ఉంచడమే కాదు మానసిక ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అందువల్ల వేడి వల్ల కలిగే నీరసాన్ని, చిరాకును తగ్గించడానికి యోగా చేయవచ్చు. వేసవిలో శరీరాన్ని చల్లబరచడంలో కొన్ని ప్రాణాయామాలు సహాయపడతాయి. వీటిని చేయడం చాలా సులభం. కనుక మీరు ప్రతి రోజూ ఉదయం కొన్ని నిమిషాలు కేటాయించి చేయవచ్చు. చంద్రభేది ప్రాణాయామం: వేసవి కాలంలో చంద్రభేది ప్రాణాయామం చేయడం చాలా ప్రయోజనకరం. ఒత్తిడిని తగ్గించడం , శరీరాన్ని చల్లబరచడమేకాదు ఇది అధిక రక్తపోటుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిని ప్రతి ఉదయం చేయవచ్చు. ఈ ప్రాణాయామం చేయడానికి మొదట సుఖాసన స్థితిలోకి వచ్చి, తరువాత పద్మాసన స్థితిలోకి రావాలి. నిటారుగా కూర్చోవాలి. నడుము, మెడను నిటారుగా ఉంచండి. ఇప్పుడు మీ కుడి వైపు ముక్కును బొటనవేలితో నొక్కి, దీర్ఘమైన శ్వాస తీసుకొని కొన్ని సెకన్ల పాటు దానిని పట్టుకుని.. తర్వాత ముక్కుకి ఎడమ వైపు రంధ్రం నుంచి గాలిని వదిలివేయాలి. ఇలా మళ్ళీ మళ్ళీ చేయండి. ఈ సమయంలో శ్వాసపై దృష్టి పెట్టండి. సిత్కారి ప్రాణాయామం: శరీరాన్ని చల్లగా ఉంచడంలో, ఒత్తిడిని తగ్గించడంలో, పిత్త దోషాన్ని నియంత్రించడంలో అలాగే అధిక రక్తపోటును నియంత్రించడంలో సిత్కారి ప్రాణాయామం సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి ముందుగా సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. నోరు తెరిచి, నాలుకను బయట ఉంచండి. నోటి ద్వారా గాలి పీల్చుకుని, ముక్కు ద్వారా గాలిని వదలండి. శీతలి ప్రాణాయామం: శీతలి ప్రాణాయామం వేసవిలో శరీరాన్ని చల్లబరచడంలో కూడా సహాయపడుతుంది. దీన్ని చేయడానికి.. బహిరంగ ప్రదేశంలో కూర్చోండి. నడుము, మెడను నిటారుగా ఉంచండి. కళ్ళు మూసుకుని నాలుకను చాపి నోటి ద్వారా గాలిని లోపలికి పీల్చుకోండి, ఆ తర్వాత ముక్కు ద్వారా గాలిని బయటకు వదలండి. అంటే కుడి ముక్కు రంధ్రాన్ని వేలితో మూసివేసి, ముక్కు ఎడమ వైపు నుండి గాలిని వదలండి. అదేవిధంగా రెండవ సారి, ఎడమ ముక్కు రంధ్రంపై వేలు ఉంచి, కుడి ముక్కు రంధ్రం నుంచి గాలిని విడిచి పెట్టండి. ఇలా 7 నుంచి 8 సార్లు చేయండి.

# ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినండి



ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఈ సాధారణ అలవాటు జీర్ణక్రియను మెరుగుపరచడానికి, శరీరాన్ని శుద్ధి చేయడానికి, చర్మాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. అంతేకాదు ఇది ఇమ్యూనిటీని బలోపేతం చేస్తుంది. కాలేయం, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. సాధారణంగా ఆరోగ్యాన్ని మెరుగుపర్చే అలవాట్లలో కొన్ని చాలా సులభం.. కానీ అవి చాలా ప్రాముఖ్యం కలిగినవి. బొప్పాయి తినడం కూడా అలాంటిదే. ఉదయం ఖాళీ కడుపుతో ఈ పండు తినడం శరీరానికి ఎంతో మంచిది. మీ ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి శాస్త్రవేత్తలు కూడా దీనిని సిఫారసు చేస్తారు. ఇది గొప్ప ప్రయోజనాలను అందించగలదు. మీ శరీరం రాత్రిపూట విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు.. అది శుద్ధి చేయడం మొదలుపెడుతుంది. ఉదయానికి, వ్యర్థాలను బయటకు పంపడానికి సిద్ధంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం ఈ ప్రక్రియకు తోడ్పడుతుంది. బొప్పాయిలో ఉండే నీరు, పపాయన్ అనే ఎంజైమ్ జీర్ణక్రియ మొదలవ్వడానికి సహాయపడతాయి. ఈ ఎంజైమ్ శరీరం వ్యర్థాలను తొలగించడానికి తోడ్పడుతుంది. కాబట్టి బొప్పాయి తినడం మీ జీర్ణక్రియను మొదలుపెట్టడానికి సహాయపడుతుంది. మీకు ఎప్పుడైనా భారంగా, కలతగా, అసౌకర్యంగా లేదా అనారోగ్యంగా అనిపించినట్లయితే బొప్పాయి మీకు సహాయం చేస్తుంది. బొప్పాయిలో ఉండే పపాయన్ అనే ఎంజైమ్ ప్రోటీన్లను విడగొట్టి జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. ఇతర ఆహారాలు తీసుకోకముందే మీ జీర్ణకోశాన్ని సిద్ధం చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది, అసిడిటీని కూడా తగ్గిస్తుంది.ఆరోగ్యకరమైన చర్మానికి జీర్ణక్రియ ముఖ్యం. బొప్పాయి విటమిన్ సి, బీటా కెరోటిన్, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. ఈ పోషకాలు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి.. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షిస్తాయి. రోజూ బొప్పాయి తీసుకోవడం వల్ల చర్మం మెరుగవుతుంది, మొటిమలు తగ్గుతాయి, చర్మం మరింత మృదువుగా తయారవుతుంది. బొప్పాయి లోని విటమిన్ ఏ శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బొప్పాయి లో ఫోలేట్, పొటాషియం, ఫైబర్ లాంటి పోషకాలు ఉంటాయి. ఇవి రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే బొప్పాయి లోని యాంటీఆక్సిడెంట్లు వాపు తగ్గించే లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి కాలేయ పనితీరు మెరుగుపరచడంలో సహాయపడతాయి.బొప్పాయి స్వీట్ గా ఉన్నప్పటికీ, ఇది గ్లైసెమిక్ సూచికను ఎక్కువగా పెంచదు. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను హఠాత్తుగా పెంచదు. అంతేకాకుండా ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, ఆకలిని నియంత్రిస్తుంది. మీకు ఉదయం లేదా మధ్యాహ్నం ఆకలిగా అనిపిస్తే భోజనానికి మధ్యలో బొప్పాయి తీసుకోవడం మంచి ఎంపిక.కొన్ని రకాల పండ్లను ఖాళీ కడుపుతో తీసుకోవడం అంతగా మంచిది కానప్పటికీ బొప్పాయి మాత్రం ప్రత్యేకమైనది. ఇది జీర్ణక్రియకు సహజంగా, సున్నితంగా సహాయపడుతుంది. ఈ పండు ఎలాంటి నొప్పి లేదా అసౌకర్యం కలిగించకుండా జీర్ణక్రియను సాఫీగా చేస్తుంది. శరీరంపై ప్రతికూల ప్రభావం చూపకుండా తన ప్రయోజనాలను అందిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఒక కప్పు నిండుగా పండిన బొప్పాయి ముక్కలు తినండి. ఆ తర్వాత కనీసం 30 నిమిషాల వరకు ఏమీ తినకుండా వేచి ఉండండి. బొప్పాయి తాజాగా ఉండాలి, మరీ పచ్చిగా ఉండకూడదు. దీన్ని పాల ఉత్పత్తులతో లేదా పుల్లని పండ్లతో కలిపి తీసుకోకండి. సపరేట్ గా తినడం ఉత్తమం. ఈ అలవాటు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

## బిజినెస్

# ఆ టికెట్‌తో ఇక రైలు ఎక్కలేరు!

దేశంలో కోట్లాది మంది రైలు ప్రయాణికులను ప్రభావితం చేసే కొత్త రూల్‌ను భారతీయ రైల్వే ప్రవేశపెడుతోంది. రైళ్లలో ప్రయాణ సౌకర్యాన్ని పెంచడం, రిజర్వ్‌డ్ కోచ్‌లలో రద్దీని నివారించడం లక్ష్యంగా ఇండియన్ రైల్వే మే 1 నుండి కొత్త నిబంధనను అమలు చేస్తోంది. ఈ నిబంధన ప్రకారం వెయిటింగ్ లిస్ట్ టికెట్లు ఉన్న ప్రయాణికులను ఇకపై స్లీపర్, ఏసీ బోగీల్లో అనుమతించరు.



### వీరిపైనే ప్రభావం

రైల్వే అమలు చేస్తున్న ఈ కొత్త మార్గదర్శకాలు ముఖ్యంగా రైల్వే కౌంటర్ల నుంచి వెయిటింగ్ లిస్ట్ టికెట్లు బుక్ చేసుకునే వారిపై ప్రభావం చూపనున్నాయి. ఐఆర్‌సీటీసీ, ఇతర అధీకృత వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్ చేసుకున్న టికెట్లు కన్‌ఫర్మ్ కాకపోతే ఆటోమేటిక్ అవి రద్దవుతాయి. ఆఫ్‌లైన్‌లో రైల్వే కౌంటర్ల ద్వారా బుక్ చేసుకున్న టికెట్లు కన్‌ఫర్మ్ కాకపోయినప్పటికీ ప్రయాణికులు వాటితో రైలు ఎక్కే అవకాశం ఉండేది. అలా ఎక్కిన ప్రయాణికులు ఎక్కడైనా ఖాళీ ఉంటే టీటీఈ ద్వారా వాటిని పొందే వీలు ఉండేది. అయితే ఇలా ఎక్కువ మంది స్లీపర్ లేదా ఏసీ బోగీల్లోకి ప్రవేశించి అన్ రిజర్వ్ డ్ సీట్లను ఆక్రమించుకోవడం లేదా ఆయా కోచ్‌లలో రద్దీకి కారణమవుతున్నారు.

### టీటీఈలకు అధికారాలు

కొత్త ఆదేశాల ప్రకారం.. ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్లకు (టీటీఈ) భారతీయ రైల్వే కొన్ని అధికారాలు ఇచ్చింది. వెయిటింగ్ లిస్ట్ టికెట్లతో రిజర్వ్‌డ్ స్లీపర్ లేదా ఏసీ సీట్లను ఆక్రమించుకున్న ప్రయాణికులకు జరిమానా విధించవచ్చు. అలాగే అటువంటి ప్రయాణికులను అన్‌రిజర్వ్‌డ్ టికెట్ హోల్డర్లు ప్రయాణించే జనరల్ కోచ్‌కు పంపించే అధికారం టీటీఈలకు ఉంటుంది.

### ఈ నిబంధన ఎందుకంటే..

ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నిబంధనను అమలు చేస్తున్నామని నార్త్ వెస్ట్రన్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కెప్టెన్ శశికిరణ్ వివరించారు. వెయిటింగ్ టికెట్ హోల్డర్లు కోచ్‌లలోకి ప్రవేశించి రిజర్వ్‌డ్ సీట్లను బలవంతంగా ఆక్రమించుకుంటున్నారని, ప్రయాణికులు తిరిగేందుకు కూడా వీలులేకుండా మార్గాలను స్తంభింపజేస్తున్నారని తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కొత్త నిబంధనతో రైళ్లలో ఎక్కేందుకు వెయిటింగ్ లిస్ట్ టికెట్లపై ఆధారపడే ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలను పునరాలోచించుకోవాల్సి ఉంటుంది. ఇకపై స్లీపర్, ఏసీ బోగీల్లో ప్రయాణించాలంటే కన్ఫర్మ్ టికెట్ తప్పనిసరి. లేదంటే మీ ట్రిప్ క్యాన్సిల్ చేసుకోవడమో లేదా జనరల్ అన్ రిజర్వ్‌డ్ క్లాస్‌లో ట్రావెల్ చేయడమో చేయాల్సి ఉంటుంది.

## ఇండియాలో 15 శాతం పడిపోయిన పుత్తడి డిమాండ్



ఇండియాలో బంగారం కొనుగోళ్లు పడిపోయాయి. పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు తేలింది. జనవరి–మార్చి త్రైమాసికంలో బంగారానికి సుమారు 15 శాతం డిమాండ్ తగ్గినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ రిపోర్టు పేర్కొన్నది. ఆ త్రైమాసికంలో గోల్డ్ సేల్స్ 118.1 టన్నులకు పడిపోయినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం తులం బంగారం ధర లక్ష వరకు ఉన్నది. డబ్ల్యూజీసీ అంచనాల ప్రకారం ఈ యేడాది బంగారం డిమాండ్ 700 నుంచి 800 టన్నుల వరకు ఉంటుందని భావిస్తున్నారు. వాస్తవానికి ఈ ఏడాదిలో బంగారం ధర 25 శాతం పెరిగింది. 10 గ్రాముల బంగారానికి లక్ష చేరిందన్న గుబులు కొనుగోలుదార్లకు పట్టుకున్నది. అయితే అక్షయ తృతీయ సందర్భంగా బంగారం సేల్స్ బాగున్నట్లు డబ్ల్యూజీసీ ఇండియా సీఈవో సచిన్ జైన్ తెలిపారు. పుత్తడి ధర పెరగడంతో కొందరు దాన్ని కొనేందుకు వెనుకాడుతున్నారు.

## మార్కెట్లకు స్వల్ప నష్టాలు



ముంబయి: దేశీయ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. భారత్–పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు సూచీలపై ప్రభావం చూపించాయి. మదుపర్లు ఆచితూచి వ్యవహరించడంతో ట్రేడింగ్ ఆద్యంతం సూచీలు తీవ్ర ఊగిసలాటకు గురై చివరకు స్వల్పంగా నష్టపోయాయి. ఈ ఉదయం 80,370 పాయింట్ల వద్ద ఉత్సాహంగానే ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాసేపు లాభాల్లో పయనించింది. ఇంట్రాడేలో 80,525.61 గరిష్ఠ స్థాయిని తాకింది. అయితే, ఆ జోరు ఎంతో సేపు కొనసాగలేదు. మదుపర్ల లాభాల స్వీకరణతో ఒత్తిడికి గురైన సూచీ.. ఒక దశలో 79,879 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరకు కాస్త తేరుకుని 46.14 పాయింట్ల స్వల్ప నష్టంతో 80,242.24 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా అత్యల్పంగా 1.75 పాయింట్లు తగ్గి 24,334.20 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 47 పైసలు పెరిగి 84.49గా కొనసాగుతోంది. నిఫ్టీలో మారుతి సుజుకీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు రాణించగా.. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, టాటా మోటార్స్, ఎస్‌బీఐ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. రియల్టీ సూచీ 2 శాతం పెరగ్గా.. మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 2శాతం మేర కుంగాయి.

# రోజూ 13,698 వాహనాలు అమ్ముతారట!



వార్షిక ప్రాతిపదికన వృద్ధి 2%–%4 శాతానికి పరిమితమైనా.. దేశీ, విదేశీ మార్కెట్లలో అమ్మకాల దన్నుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్యాసింజర్ల వాహనాల విక్రయాలు 50 లక్షల మార్కును తాకే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ ఒక నివేదికలో వెల్లడించింది. అంటే రోజూ 13,698 వాహనాలు విక్రయిస్తారని అంచనా వేసింది. తద్వారా వరుసగా నాలుగో ఏడాదీ రికార్డు అమ్మకాలు సాధించినట్లవుతుందని క్రిసిల్ రేటింగ్స్ పేర్కొంది. సాధారణం కన్నా మెరుగైన వర్షపాతం ఉంటుందనే అంచనాలతో గ్రామీణ ప్రాంతాలు కోలుకుంటే ఎంట్రీ%–%స్థాయి కార్లకు డిమాండ్ మెరుగుపడొచ్చని వివరించింది. 'ప్యాసింజర్ వాహనాల వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం 2%–%4 శాతానికి పరిమితం కావచ్చు. కానీ, కొత్త ఉత్పత్తులతో యుటిలిటీ వాహనాల (యూవీ) వృద్ధి 10 శాతం స్థాయిలో దూసుకెళ్తుంది. మొత్తం అమ్మకాల పరిమాణంలోను, కొత్తగా వచ్చే మోడల్స్‌లోనూ యూవీల వాటా 68%–%70 శాతంగా ఉండనుంది' అని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ అనుజ్ సేథి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం ప్యాసింజర్ వాహనాల అమ్మకాల్లో దేశీ మార్కెట్ వాటా 85 శాతంగా ఉండగా, మిగతా వాటా ఎగుమతులది ఉంది.

### ఈవీల వృద్ధి 3.5 శాతానికి పరిమితం..

కొత్త మోడల్స్ ప్రవేశపెట్టినా, బ్యాటరీ ఖరీదు తగ్గినా అధిక రేట్లు, ఒక మోస్తరు చార్జింగ్ మౌలిక సదుపాయాలు, రేంజ్ (మైలేజీ)పరమైన అనుమానాల కారణంగా ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) అమ్మకాల వృద్ధి 3%–%3.5 శాతానికి పరిమితం కావచ్చు. పట్టణ ప్రాంత యూజర్లు దీన్ని రెండో కారు కింద ఒక ఆప్షన్‌గా మాత్రమే పరిగణించవచ్చు. లో బేస్ కారణంగా గతేడాది ఈవీ సెగ్మెంట్ రెట్టింపయినప్పటికీ ఆ తర్వాత వృద్ధి నెమ్మదించింది. టెస్లా సహా గ్లోబల్ ఈవీ మోడల్స్ రావడం వల్ల ప్రీమియం సెగ్మెంట్లో పోటీ తీవ్రతరమవుతుంది. కస్టమర్ల అంచనాలు పెరిగిపోతాయి కాబట్టి దేశీ తయారీ సంస్థలు వేగవంతంగా కొత్త టెక్నాలజీలకు అప్‌గ్రేడ్ కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే, ప్రస్తుతం భారీ టారిఫ్‌లు ఉన్నందున దిగుమతులు వెల్లువెత్తకపోవచ్చు. రాబోయే రోజుల్లో వడ్డీ రేట్ల తగ్గింపు వేగం, ఈవీల వినియోగం, సరఫరావ్యవస్థపరమైన షాక్‌లు మొదలైనవి చిప్‌లు, బ్యాటరీ సెల్స్ లభ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల కారణంగా ఎగుమతులు 5–7 శాతానికి నెమ్మదించవచ్చు. మొత్తం ప్యాసింజర్ వాహనాల అమ్మకాల్లో అమెరికా వాటా సుమారు 1 శాతమే కాబట్టి జూన్ నుంచి అమలయ్యే 25 శాతం టారిఫ్‌ల ప్రభావం పరిశ్రమపై పెద్దగా ఉండకపోవచ్చు. భౌగోళికరాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో వాహనాల కంపెనీలు ప్రత్యామ్నాయంగా మెక్సికో, గల్ఫ్ దేశాలు, దక్షిణాఫ్రికా, తూర్పు ఆసియా మార్కెట్లపై దృష్టి పెట్టొచ్చు

## స్పోర్ట్స్

# టీమిండియాతో టెస్టులకు ముందు.. ఇంగ్లండ్ బోర్డు కీలక నిర్ణయం!



సొంతగడ్డపై సమ్మర్ సీజన్ షెడ్యూల్ నేపథ్యంలో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్ మాజీ పేసర్ టిమ్ సౌథీని కోచింగ్ సిబ్బందిలో చేర్చుకునే దిశగా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కాగా గతేడాది అంతర్జాతీయ క్రికెట్‌కుఇంగ్లండ్ దిగ్గజ పేసర్ జేమ్స్ ఆండర్సన్ వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అతడు ఇంగ్లిష్ జట్టు ఫాస్ట్ బౌలింగ్ కన్సల్టెంట్‌గా అతడు పనిచేశాడు. అయితే, దేశవాళీ క్రికెట్‌లో లంకాషైర్ తరఫున ఆడేందుకు ఆండర్సన్ సిద్ధం కావడంతో ఆ పోస్టు ఖాళీ అయింది. ఈ నేపథ్యంలోనే కివీస్ మాజీ ఆటగాడు టిమ్ సౌథీకి ఇంగ్లండ్ బోర్డు ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. కాగా ఇంగ్లండ్ టెస్టు, పరిమిత ఓవర్ల క్రికెట్ హెడ్‌కోచ్‌గా న్యూజిలాండ్ దిగ్గజం బ్రెండన్ మెకల్లమ్ పనిచేస్తున్న విషయం తెలిసిందే. రెడ్‌బాల్ క్రికెట్‌లో మెకల్లమ్ 'బజ్‌బాల్'తో సరికొత్త ప్రయోగాలు చేసి సఫలమైనా.. వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం అనుకున్న ఫలితాలు రాబట్టలేకపోతున్నాడు. ఇదిలా ఉంటే.. సౌథీతో మెకల్లమ్‌కు మంచి అనుబంధం ఉంది. అతడి చొరవతోనే ఇంగ్లిష్ జట్టు బోర్డు ఈ కివీస్ పేసర్‌ను కోచింగ్ సిబ్బందిలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు బీబీసీ తన కథనంలో పేర్కొంది. కాగా మెకల్లమ్ జట్టులో ఇప్పటికే న్యూజిలాండ్ నుంచి జీతన్ పటేల్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇంగ్లండ్ జట్టు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా అతడు సేవలు అందిస్తున్నాడు. ఇక సౌథీ కూడా చేరితే హెడ్‌కోచ్‌తో కలిపి ఈ సంఖ్య ?మూడుకు చేరుతుంది.

### టీమిండియాతో ఐదు టెస్టులు

ఇక 36 ఏళ్ల టిమ్ సౌథీ గతేడాది డిసెంబరులో రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. న్యూజిలాండ్ తరఫున 107 టెస్టులు, 161 వన్డేలు, 125 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఈ రైటార్మ్ పేసర్... ఆయా ఫార్మాట్లలో 391, 221, 164 వికెట్లు తీశాడు. కాగా ఇంగ్లండ్ జింబాబ్వేతో ఏకైక టెస్టుతో తమ వేసవి సీజన్‌ను మొదలుపెట్టనుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడనుంది. అనంతరం జూన్ 20 నుంచి టీమిండియాతో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడనుంది.

## '2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలి'



ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ఈ సారి పేలవ ప్రదర్శన చేస్తోంది. సీఎస్కే అన్ని విభాగాల్లో విఫలమవుతూ ప్లే ఆఫ్స్ రేసులో చాలా వెనుకబడి పోయింది. ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడి రెండే విజయాలు మాత్రమే సాధించింది. మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లో గెలిచినా సీఎస్కే పాయింట్ల పట్టికలో టాప్–4లో నిలిచే అవకాశాలు లేవు. గాయం కారణంగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఐదు మ్యాచ్‌ల తర్వాత సీజన్ మొత్తానికి దూరం కావడం, ఉన్న ఆటగాళ్లు నిలకడగా ఆడకపోవడం వల్ల చెన్నై ఇబ్బందిపడుతోంది. తిరిగి కెప్టెన్సీ పగ్గాలు అందుకున్న ధోనీ కూడా పెద్దగా రాణించట్లేదు. ఈ సీజన్‌లో 98 బంతులు ఎదుర్కొన్న ధోనీ.. 140 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్ ధోనీ గురించి మాట్లాడాడు. 2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని సూచించాడు. 'ధోనీ ఇప్పటికే తాను సాధించాల్సిదంతా సాధించేశాడు. ఆటపరంగా అతను ఇంకా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. అయితే, ఏం చేయాలన్నది మాత్రం అతని ఇష్టమే. కానీ, నా అభిప్రాయం ప్రకారం జట్టు అవసరాల దృష్ట్యా వచ్చే ఏడాది అతను ఆడాల్సిన అవసరం లేదు. ఐ లయ్ యూ ఎం ఎస్. నువ్వొక ఛాంపియన్‌వి. ఐకాన్‌వి' అని గిల్‌క్రిస్ట్ పేర్కొన్నాడు. వచ్చే సీజన్‌కు ముందు జట్టులో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నాడు. ధోనీతోపాటు షేక్ రషీద్, డేవాన్ కాన్వే, దీపక్ హుడాలను పక్కనపెట్టాలని గిల్‌క్రిస్ట్ సూచించాడు. ఇక, ఐపీఎల్ 2025 సీజన్‌లో దిశ ముగిసేసరికి పాయింట్ల పట్టికలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ టాప్ 2లో నిలుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశాడు.

## 2026 ఏషియన్ గేమ్స్‌లో క్రికెట్.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఒలింపిక్ కమిటీ



వచ్చే ఏడాది జపాన్‌లో జరగనున్న 20వ ఆసియా క్రీడల్లో క్రికెట్ చేరికకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఆర్గనైజింగ్ కమిటీతో భేటి అనంతరం ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా ఈ విషయాన్ని వెల్లడించింది. తదుపరి ఆసియా క్రీడల్లో క్రికెట్‌తో పాటు మిక్సడ్ మార్షల్ ఆర్ట్స్ క్రీడకు కూడా అప్రూవల్ లభించింది. క్రితం ఆసియా క్రీడల్లో (2022 హాంగ్‌ఝౌ గేమ్స్, చైనా) లాగానే ఈసారి కూడా పురుషులు, మహిళల విభాగాల్లో క్రికెట్ పోటీలు జరుగుతాయి. టీ20 ఫార్మాట్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. 14 పురుష జట్లు, 9 మహిళల టీమ్స్ పాల్గొంటాయి. గత ఆసియా క్రీడల్లో టీమిండియా పురుషులు, మహిళల విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించింది. ఆసియా క్రీడల్లో క్రికెట్‌ను తొలిసారి 2010లో పరిచయం చేశారు. ఆతర్వాత కేవలం రెండు సార్లు (2014, 2022) మాత్రమే ఆసియా క్రీడల్లో క్రికెట్‌కు అనుమతి లభించింది. 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చడంతో తదుపరి ఆసియా క్రీడల్లో కూడా క్రికెట్ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ లభించింది. 1900 (పారిస్ ఒలింపిక్స్) తర్వాత ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చడం ఇదే మొదటిసారి. కేవలం రెండు క్రికెట్ జట్లు పాల్గొన్న ఆ ఒలింపిక్స్‌లో ఫ్రాన్స్‌పై గ్రేట్ బ్రిటన్ 158 పరుగుల తేడాతో విజయం సాధించి గోల్డ్ మెడల్ గెలుచుకుంది. 2026 ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరుగుతాయి. పురుషులు, మహిళల విభాగాల్లో భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతుంది. గత ఆసియా క్రీడల్లో రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలోని భారత పురుషుల టీమ్ అత్యధిక సీడింగ్ (పాయింట్లు) ఆధారంగా గోల్డ్ మెడల్ గెల్చుకోగా.. హర్మన్ నేతృత్వంలోని భారత మహిళల టీమ్ ఫైనల్లో శ్రీలంకపై 19 పరుగుల తేడాతో విజయం సాధించి పసిడి పతకం? కైవసం చేసుకుంది.



# లైక్స్ కోసం ఏదైనా రాసేస్తారు


ఇటీవల తన కొత్త సినిమా ప్రచారంలో భాగంగా జరిగిన ఈవెంట్‌లో నటి మౌనీరాయ్ న్యూలుక్‌లో కనిపించారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె అందం కోసం శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రచారం జరిగింది. ఈ లుక్‌లో కొన్ని ఏఐ వీడియోలను కూడా క్రియేట్ చేసి షేర్ చేశారు. తాజాగా దీనిపై మౌనీరాయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటివి ప్రచారం చేసేవారిని చూస్తే జాలి వేస్తుందన్నారు. "నా లుక్‌పై వచ్చిన ఎన్నో ఏఐ వీడియోలు చూశాను. అవి భయంకరంగా ఉన్నాయి. నా ముఖాన్ని వేరొకరి శరీరానికి అతికించారు. ఆ వీడియోలు చూడడానికి కూడా చాలా అసహ్యంగా ఉన్నాయి. ఇలాంటివి క్రియేట్ చేయడం వల్ల వారికి ఎలాంటి ఆనందం వస్తుందో నాకు ఇప్పటికీ అర్థం కాదు. వారి లక్ష్యం ఏమిటనేది తెలియదు. ఇలాంటివారు ఎవరిలోనూ మంచిని చూడలేరు. నేను సోషల్ మీడియాను ఉపయోగించడం ప్రారంభించిన తొలినాళ్లలో నెగెటివ్ కామెంట్స్ చేసేవారి ప్రొఫైల్ ఓపెన్ చేసి వారి గురించి తెలుసుకొని బ్లాక్ చేసేదాన్ని. ఇప్పుడు ఇలాంటి వారిని చూస్తే జాలి వేస్తోంది. వారికి సరైన బుద్ధిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తాను. వారి లైక్‌ల కోసం సెలబ్రిటీలపై చెత్త సమాచారమంతా రాస్తారు" అని అసహనం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం మౌనీరాయ్ 'ది భూత్నీ' ప్రచారంలో బిజీగా ఉన్నారు. సంజయ్‌దత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు సిద్ధాంత్ సచ్‌దేవ్ దర్శకత్వం వహించారు. మే1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తనకు చాలా ప్రత్యేకమని మౌనీ ఇటీవల ఓ కార్యక్రమంలో తెలిపారు. ఇందులోని స్టంట్స్ కోసం డూప్స్‌ను ఉపయోగించలేదని.. తానే స్వయంగా చేశానని చెప్పారు.

# పబ్లిసిటీ గురించి అసలు పట్టించుకోను



రజనీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు స్టార్ హీరో వెంకటేశ్. ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆధ్యాత్మిక ప్రయాణం గురించి చెప్పారు. అలాగే తాను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు రజనీకాంత్ ఓ సలహా ఇచ్చారని అప్పటినుంచి ఇప్పటివరకూ ఆ సలహానే పాటిస్తున్నానన్నారు. "రజనీకాంత్‌కు, నాకు ఇద్దరికీ ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. మా నాన్నతో కలిసి ఆయన వర్క్ చేశారు. నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ సమయంలో బ్యానర్లు కట్టారా? పోస్టర్‌లలో మన ముఖం బాగా కనిపిస్తుందా? మ్యాగజైన్ ఫ్రంట్ పేజ్‌లో మన ఫొటో వేశారా? ఇలాంటి వాటి గురించి ఆలోచించొద్దన్నారు. మన పని మనం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అప్పటినుంచి ఇప్పటివరకూ అదే సలహాను పాటిస్తున్నాను. పబ్లిసిటీ గురించి పట్టించుకోను. దేని గురించి ఎక్కువగా ఆలోచించను" అని వెంకటేశ్ చెప్పారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో వెంకటేశ్ తనకు అరుణాచలం అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. రమణ మహర్షిని ఆరాధిస్తానని తెలిపారు. చిన్నప్పటినుంచి ఆధ్యాత్మిక భావాలు ఎక్కువేనని చెప్పారు. దేవుడంటే భయం ఎక్కువని.. భగవంతుడికి సంబంధించిన ఎన్నో పుస్తకాలు చదివినట్లు తెలిపారు. 'ఘర్షణ' సమయంలో తాను ప్రయాణిస్తున్న పడవ మునిగిపోయిందని దేవుడి దయతోనే ఎలాంటి ప్రమాదం జరగకుండా బయటపడినట్లు చెప్పారు.



# హిట్ 3 సినిమా నా కొడుకుకి చూపించను

నాని హీరోగా నటించిన హిట్ 3 సినిమా మరికొద్ది గంటల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హిట్ ఫ్రాంచైజీలో వస్తున్న మూడో చిత్రమిది. మొదటి భాగంలో విశ్వక్ సేన్, రెండో భాగంలో అడివి శేష్ హీరోగా నటించారు. ఇక మూడో భాగంలో అర్జున్ సర్కార్‌గా నాని అలరించబోతున్నాడు. అయితే మొదటి రెండు భాగాలు ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్ కాగా.. హిట్ 3 మాత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది. ఇందులో రక్తపాతం అధికంగా ఉండబోతుందట. అందుకే సెన్సార్ సభ్యులు 'ఎ' సర్టిఫికెట్ జారీ చేశారు. అలాగే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) కొన్ని మార్పులు చేయాలని చిత్రబృందానికి సూచించింది. ఈ లెక్కన సినిమా వయొలెన్స్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకోవచ్చు. హీరో నాని కూడా వయొలెన్స్ ఎక్కువగానే ఉంటుందని చెబుతున్నాడు. అంతేకాదు పిల్లలు ఎవరూ ఈ సినిమా చూడొద్దని విజ్ఞప్తి చేశాడు. తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. 'హిట్ 3లో వయొలెన్స్ ఎక్కువగానే ఉంటుంది. నా పిల్లలకు ఈ చిత్రం చూపించను. టీజర్, ట్రైలర్ కూడా చూపించలేదు. వాళ్లకు హిట్ 3 అనే ఒక సినిమా వస్తుందని తప్పా..అందులో నేను ఎలా నటించాననే విషయం తెలియదు. మీరు(ప్రేక్షకులు) కూడా మీ పిల్లలకు ఈ సినిమా చూపించకండి. 18 ఏళ్లు పైబడిన వాళ్లు మాత్రమే ఈ సినిమాకి రండి. చాలా ఎంజాయ్ చేస్తారు' అని నాని చెప్పారు. శైలేష్ కొలను తెరకెక్కించిన ఈ చిత్రం మే 1న రిలీజ్ కానుంది.



# 'సంక్రాంతికి వస్తున్నాం' బాటలో రాబిన్‌హుడ్

నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం రాబిన్‌హుడ్. ఉగాది కానుకగా మార్చి 28న థియేటర్లలోకి వచ్చిన చిత్రం.. ఆశించిన స్థాయిలో అభిమానులను ఆకట్టుకోలేకపోయింది. దీంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్లు రాబట్టడంలో తేలిపోయింది. ఈ మూవీ ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ సైతం కెమియో పాత్రలో మెరిశారు. వార్నర్ కోసమైనా థియేటర్లకు వస్తారనుకున్నప్పటికీ అది కూడా పెద్దగా వర్కవుట్ అవ్వలేదు. ఇప్పటికే ఈ సినిమా విడుదలై నెలరోజులు పూర్తవ్వడంతో ఈ మూవీ ఓటీటీకి ఎప్పుడొస్తుందా అభిమానులు ఎదురు చూస్తున్నారు. గతంలో మే 4న ఓటీటీ వస్తుందని వార్తలొచ్చాయి. కానీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. మరోవైపు వచ్చేనెల 10 నుంచి స్ట్రీమింగ్ కానుందని టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ హక్కులను జీ5 సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సంక్రాంతికి వస్తున్నాం తరహాలో ఒకేరోజు టీవీలతో పాటు ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది.

రాబిన్‌హుడ్ కథేంటంటే..

'రాబిన్ హుడ్' విషయానికొస్తే.. రామ్ (నితిన్) ఓ అనాథ. అనాథ?శ్రమాల కోసం రాబిన్ హుడ్ పేరుతో దొంగతనాలు చేస్తుంటాడు. కొన్ని కారణాల వల్ల ఓ సెక్యూరిటీ ఏజెన్సీలో చేరుతాడు. ఆస్ట్?్రలియా నుంచి ఇండియాకు వచ్చిన నీరా (శ్రీలీల)కు సెక్యూరిటీగా ఉంటాడు. ఓరోజు నీరాని ఎవరో కిడ్నాప్ చేస్తారు. మరి రామ్, నీరాని ఎలా రక్షించాడు? చివరకు ఏమైందనేదే మిగతా స్టోరీ.

# మహేష్ పాస్‌పోర్ట్ సీజ్ చేయడం జక్కన్నకి సాధ్యం కావడం లేదుగా.. మళ్లీ వెకేషన్‌కి..!



సూపర్ స్టార్ మహేష్ బాబు ఎంత బిజీగా ఉన్నా కూడా ఫ్యామిలీతో ఏడాదికి రెండు మూడు సార్లు వెకేషన్‌కి వెళ్లడం కామన్. అయితే రాజమౌళితో మహేష్ బాబు సినిమా చేయబోతున్నాడు అనగానే మహేష్ బాబు ఇక మూడేళ్లపాటు పూర్తిగా లాక్ చేయబడతాడా అని అందరు అనుకున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు పాస్ పోర్ట్ సీజ్ చేసినట్లు దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ఆ మధ్య ఒక వీడియో ద్వారా తెలియజేశాడు. దాంతో పాపం మహేష్‌కి కష్టాలు మొదలైనట్టే అని అందరు అనుకున్నారు. కాని మహేష్ బాబు అందరు హీరోల మాదిరిగా రాజమౌళి బోన్‌లో చిక్కలేదు. గతంలో పిల్లలకు హాలిడేస్ ఇచ్చినప్పుడు ఫ్యామిలీతో కలిసి టూర్స్ వేసే అలవాటును మహేష్ బాబు కొనసాగిస్తూనే ఉన్నాడు. ఒకవైపు షూటింగ్‌లో పాల్గొంటూనే మరోవైపు విదేశాలకి టూర్స్ వేస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం ఫ్యామిలీతో ఇటలీ వెళ్లిన మహేష్ బాబు త్వరలో మరోసారి ఫారెన్ టూర్ వేయబోతున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎస్ఎస్ఎంబీ 29 మూవీ చిత్రీకరణ జరుపుకుంటుంది. ప్రియాంక చోప్రాతో మహేష్ బాబు కాలు కదుపుతున్నట్టు తెలుస్తుండగా, ఆ పాట చిత్రీకరణ పూర్తి అయిన వెంటనే సమ్మర్ హాలిడేస్ తీసుకుంటున్నారని టాక్. మహేష్ నమ్రత దంపతుల కుమార్తె సితార ఘట్టమనేనికి వేసవి సెలవులు ఇచ్చేశారు. కుమారుడు గౌతమ్ ఇప్పుడు విదేశాలలో చదువుతున్నారు. ఈ క్రమంలో మహేష్, నమ్రత, సితార అతని దగ్గరకి వెళతారని సమాచారం. నెల రోజుల పాటు మహేష్ బాబు ఇండియాలో ఉండరని ఫ్యామిలీతో కలిసి విదేశాలలో విహరిస్తారని సమాచారం.రాజమౌళితో సినిమా చేస్తున్న సమయంలో మహేష్ బాబుకి నెల రోజుల గ్యాప్ దొరికిందంటే మాములు విషయం కాదు. మహేష్ పాస్‌పోర్ట్ సీజ్ చేయడం అంత బిజీ కాదు అంటూ నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. మహేష్ బాబు ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలలో రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను దుర్గా ఆర్ట్స్ పతాకంపై కే ఎల్ నారాయణ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com